


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 25 సెప్టెంబర్ 2025

## వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# నోటీసు బోర్డులు.. ఆపై..బేరాలు?

పోరుమామిళ్ల - మేజర్ న్యూస్

- అక్రమ నిర్మాణాలు తొలగించడంలో అధికారులు పీచే మూడ్
- రూ.కోట్ల విలువైన స్థలాలు ఆక్రమిస్తున్న పట్టించుకోకపోవడం ఆంతర్యం ఏమిటో?
- నామమాత్రంగా ఫ్లెక్సీలు ఏర్పాటు.. ఆ తరువాతే ఆమ్యామ్య భేరాలు?
- అడిగితే చూస్తాం, చేస్తాం, నోటీసులు ఇస్తాం అంటున్న అధికారులు

2లో

## ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో.... శారదాదేవి అలంకారం



2లో

## వడ్డీ వ్యాపారి కిడ్నాప్, హత్య కేసును చేదించిన పోలీసులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన వడ్డీ వ్యాపారి కిడ్నాప్ మరియు హత్య కేసును ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు చేధించి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ షేల్కే నచికేతి విశ్వనాథ్ తెలిపారు. బుధవారం 8లో

## అధైర్య పడోద్దు... అండగా ఉంటాం

### ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

చక్రాయపేట మేజర్‌న్యూస్: అధైర్య పడోద్దని తాము ఎల్లవేళలా అండగా ఉంటామని కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి,



2లో

# అమృత్ కాంట్రాక్టు రద్దు!



- అమృత్ 1.0 ఫేజ్-1 పనులు పూర్తికి అధికారుల కసరత్తు
- నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిన కాంట్రాక్టర్‌తో కాంట్రాక్టు రద్దు
- 37 శాతం పెండింగ్ పనులకు రూ.9 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- అనుమతులు రాగానే పనులకు టెండర్లు
- వేసవి నాటికి పూర్తి చేయాలని నిర్ణయం

కడప బ్యూరో - మేజర్ న్యూస్

కడప నగర ప్రజలు దాహంతో అల్లాడుతున్నా అమృత్ పథకం పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదు. పనులు ప్రారంభమై ఏడేళ్ళు గడిచిపోయింది. మార్చి 2025కు నాటికే పూర్తి చేయాల్సిన పనులు నేటికి 63 శాతం మాత్రమే పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌కు ఎంత గడువు ఇచ్చినా ఫలితం లేకపోయింది. 60సీ కింద నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. పనులు పూర్తి చేయకుండా చేతులెత్తేశారు. దీంతో పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. రూ.9 కోట్లతో కడప కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పెండింగ్ పనులకు టెండర్లు పిలుస్తామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు అమృత్ 2.0 పనులకు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో టెండర్ల దశలో ఉంది.

మిగతా 2పేజీలో

# అమృత్ కాంట్రాక్టు రద్దు !

(మొదటి పేజీ తరువాయి)

కడప నగరంలో నాలుగు లక్షల పైగా జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం 57.10 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) డిమాండుకుగాను 50.92 ఎంఎల్‌డీ సరఫరా అవుతున్నాయి. ఇంకా 6.18 ఎంఎల్‌డీ లోటు ఉంది. నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు రెండు, మూడు రోజులకొకసారి నీళ్లవ్వడం జరుగుతోంది. అయితే రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అమృత్ 1.0 ఫేస్-1 కింద కడప తాగునీటి సరఫరా పథకం కోసం 43.82 కోట్ల రూపాయలు మంజూరుకాగా, రూ.25.938 కోట్లు విడుదలైంది. కాగా, రూ.26.31 కోట్ల ఖర్చుతో 63 శాతం పనులే పూర్తయ్యాయి. 2018లో మొదలైన పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జీపీఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పనుల్ని చేపట్టింది. ఒప్పందం ప్రకారం రెండేళ్లలో అంటే 2020, ఫిబ్రవరిలోగా పనులు పూర్తి చేయాలి. ఆ సంస్థ పనులు పూర్తి చేయకపోవడంతో అధికారులు ఐదు పర్యాయాలు గడువు పెంచుతూ వచ్చారు. వాస్తవానికి ఇప్పటి వరకు పెంచిన గడువు మేరకు 2025 మార్చి నాటికి పనులను పూర్తి చేయాల్సి వుంది. కానీ పనులు ముందుకు సాలేదు. అయితే ఆ సంస్థ ప్రతినిధుల నుంచి స్పందన లేదు. చివరకు 60సీ కింద నోటీసులిచ్చారు. అయినా ఆ నోటీసులకు ఎటువంటి స్పందన లేదు. దీంతో అధికారులు సదరు సంస్థతో చేసుకున్న కాంట్రాక్టు రద్దు చేసుకున్నారు. ఇప్పటి వరకు 63 శాతం పనులు మాత్రమే పూర్తవ్వడంతో మిగిలిన 37 శాతం పనులు పూర్తి చేసేందుకు కార్పొరేషన్ అధికారులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ పనులు పూర్తి చేసేందుకు రూ.9 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పెండింగ్ పనులకు టెండర్లు పిలవాలని అధికారులు నిర్ణయించారు.

**37 శాతం పనులకు రూ.9 కోట్లతో ప్రతిపాదనలు..**

వాస్తవానికి కడప నగరంలోని ప్రతి పౌరుడికీ ప్రతిరోజూ 135 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలన్నది అమృత్ పథకం లక్ష్యం. ఇందులో భాగంగా పెన్నానది నుంచి గ్రావిటీ పంపింగ్ మెయిన్ 3.1 కిలోమీటర్ల మేర వేయాల్సి ఉంది. అయితే 60 మీటర్ల మేర ఇంకా పెండింగ్‌లో ఉంది. ఒక కిలోమీటరు మాత్రమే పైప్ లైన్ పరీక్షించినట్లు తెలుస్తోంది. 9.9 కిలో మీటర్ల గ్రావిటీ లైన్ వేయాల్సి ఉండగా, 7.70 కిలోమీటర్లు పూర్తి చేశారని అధికారులు చెబుతున్నారు. అందులో కేవలం 700 మీటర్ల లైన్ మాత్రమే పరీక్షించారు. నాలుగు కిలోమీటర్ల మెయిన్ పంపింగ్ దాదాపు పూర్తి చేశారు. అయితే ఇప్పటివరకు పరీక్షలు మాత్రం నిర్వహించలేదు. పైప్ లైన్ పరీక్షలు పూర్తి చేయకుండా పైపుల ద్వారా నీటిని సరఫరా చేయటం సాధ్యం కాదు. ఈ పని నిర్వహణలో అధికారులు, కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇక కడప నగరంలోని 6 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. అవి ఇంతవరకు పూర్తి కాలేదు. అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. పట్టణ సమీపంలోని తిలక్‌నగర్ లో 2000 కేఎల్, చిన్నచౌకు పోలీస్ స్టేషన్ వద్ద 1000 కేఎల్ సామర్థ్యం గల రెండు ట్యాంకుల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభమే కాలేదని తెలుస్తోంది. పాతకడప, శంకరాపురం కాలనీ, ప్రకాశ్ నగర్, ప్రభుత్వ యునాని వైద్యశాలల వద్ద నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం 90 శాతం మేర పూర్తయ్యాయి. మిగిలిన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఈ ట్యాంకుల నుంచి నివాస ప్రాంతాల్లోకి మంచినీటిని పంపింగ్ చేయడానికి 59 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయాల్సి ఉండగా, 57 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రెండు కిలోమీటర్ల మేర పనులు పెండింగ్ లో ఉన్నాయి. పూర్తయిన పైప్ లైన్‌కు సంబంధించి పరీక్షలు కూడా నిర్వహించలేదు. పెన్నా నది నుంచి వచ్చే పైప్‌లైన్ల ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపి అక్కడ నుంచి ప్రత్యేక డిస్ట్రిబ్యూషన్ లైన్లను వేసి నగరంలోని ప్రతి ఇంటికీ మంచినీటి కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేయాలన్నది పథకం లక్ష్యం. కానీ నేటికీ 63 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రూ.9కోట్లతో ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలకు అనుమతి లభించగానే పెండింగ్ పనులకు టెండర్లు పిలుస్తామని అధికారులు చెబుతున్నారు.

## నోటీస్ బోర్డులు.. ఆపై బేరాలు..



**పోరుమామిళ్ల - మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పొలం నర్సింగ్ పల్లె వద్ద సర్వేనెంబర్ 622 లో ప్రభుత్వ భూమి 34 సెంట్లు రాళ్లగుట్టగా ఆన్లైన్లో ఉన్నది. ఈ స్థలాన్ని నరసింగపల్లి గ్రామానికి చెందిన అగ్రకులస్తులు ఆక్రమణ చేశారు. ఈ ప్రభుత్వ భూమి కడప నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లే రహదారిలో పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయానికి మూడు కిలోమీటర్లు దూరం లో ఉన్నది. ఇందులో అక్రమంగా నిర్మాణ కట్టడాలు చేపట్టారు. అందులోనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, బోరు ఏర్పాటు చేశారు. కానీ సర్వేనెంబర్ 415 లో ఇండ్ల చెన్నమ్మ భర్త వెంకటరెడ్డి పేరుతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు రెవిన్యూ అధికారులు ఎన్ఓసి ఇవ్వడం జరిగింది. కానీ సర్వే నంబర్622 లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బిగించారు.ఎన్నో ఫిర్యాదుల అనంతరం పోరుమామిళ్ల మండల రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 622లో నామ్ కె వాస్తే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అక్రమ కట్టడాలు తొలగించుటకు అధికారులు చూద్దాం చేస్తాం నోటీసులు ఇస్తాం అన్న ధోరణిలో ఉండడం చూస్తుంటే ఇందులో ఉన్న మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అలాగే సర్వేనెంబర్ 418 (గుర్రాల బాట) లో 13.40 సెంట్లు ఆక్రమణకు గురైంది. ఈ ప్రభుత్వ భూముల విలువ దాదాపు కోటి రూపాయలు చేస్తుందని అంచనా. మైదుకూరు నుండి పోరుమామిళ్ల మీదుగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ స్థలం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధి నరసింగుపల్లె ప్రధాన రహదారికి ప్రక్కనే ఉన్నది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలు తొలగిస్తారో లేదో వేచి చూడాలి. లేని ఎడల ఈ విషయంపై కలెక్టర్ దృష్టి సారించాలని కోరుకుంటున్నారు.

## జగన్ వెళ్తారా లేదా రాజీనామా చేస్తారా?

**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైకాపా అధినేత, పులివెందుల శాసన సభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్తారా లేదా రాజీనామా చేస్తారా? అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ హోదా, తనకు నాయకుని హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. నియోజకవర్గ సమస్యలపై పోరాటం చేయాల్సింది పోయి ఈ వ్యాఖ్యలు చేయడం శోచనీయం అన్నారు. ఓ వైపు నియోజకవర్గంలో సమస్యలతో అల్లాడుతుంటే మరోవైపు తనకు, తన పార్టీకి ప్రతిపక్ష హోదా కోరడం విడ్డూరమన్నారు. నియమావళి ప్రకారం పది శాతం సభ్యుల సంఖ్య ఉంటే అవి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నూర్ బాషా, అంజీ, నాగరాజు, అమర్, ఉత్తన్న, వెంకటేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** పెళ్లి చూపులకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు తెదేపా కార్యకర్త ఎల్లనూరు నాగేంద్ర (30) అనే యువకుడు మృతి చెందాడు తల్లిదండ్రులతో కలిసి సోమవారం పెళ్లి చూపులకు కోసం గిద్దలూరు వెళుతుండగా నాగేంద్ర సంజీవరాయణి పేట సమీపంలో ఎదురుగా వస్తున్న బొలోరో వాహనం వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది నాగేంద్రతో పాటు గాయపడ్డ తండ్రి తల్లిని మెరుగైన చికిత్స కోసం నంద్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం నాగేంద్ర మృతి చెందగా తండ్రి వెంకటసుబ్బయ్య తల్లి వెంకట్ బొమ్మ అక్కడే చికిత్స పొందుతున్నారు నాగేంద్ర మృతిలో లింగారెడ్డిపల్లి స్వగ్రామం విషాద ఛాయలు అమలుకున్నాయి మృతదేహానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎగువ సాగిలేరు ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి మండలంలోని చుట్టుపక్కల ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

## అధైర్య పడోద్దు.. అండగా ఉంటాం

**కార్యకర్త ఆదినారాయణ రెడ్డికి పరామర్శించిన ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్త ఆదినారాయణ రెడ్డికి భరోసా కల్పించారు. బుధవారం మండలంలో ఉన్న చిలెకంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దూరు గ్రామం వైఎస్ఆర్సీపి సీనియర్ కార్యకర్త ఆదినారాయణ రెడ్డిని కడప ఎంపీ పరామర్శించారు. అలాగే ఘటనకు సంబంధించి విషయాలను అడిగా తెలుసుకుని, శాంతియుతంగా పోరాడుదామని, కార్యకర్తకు ఎంపి ధైర్యం చెప్పారు. ఈనెల 15న టిడిపికి చెందిన కొందరు వ్యక్తుల దాడిలో వైఎస్ఆర్సీపి కార్యకర్త గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాద్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దొండ్ల వాగు గ్రామంలో పంట నమోదు చేసిన వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని బుధవారం దొండ్ల వాగు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఇప్పటి వరకు జరిగిన పంట నమోదు వివరాలను సక్రమంగా జరిగిందా లేదా అనే విషయమై స్థానిక రైతు సేవా కేంద్ర సిబ్బంది గంగాధర్ ను కలిసి ఆయన పరిశీలించారు.అలాగే ఆ గ్రామంలో పంట పొలాలలోకి వెళ్లి పి.రమాదేవి సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. అలాగే నిరంజన్ రెడ్డి అనే రైతు సాగుచేసిన మొక్కజొన్న పంటను తనిఖీ చేసి సూపర్ చెక్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఖరీఫ్ 2025 కి సంబంధించి పంట నమోదు త్వరితగతిని పూర్తి చేయాలనీ ఖరీఫ్ లో సాగు లో ఉన్న ప్రతి పంట ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు కావాలని ఏవో రమేష్ తమ సిబ్బంది అయిన గంగాధర్ కు వివరించారు. ఈ క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగానే పంటల భీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడతాయని ఆయన తెలిపారు. పంట సాగు చేసిన రైతులందరు తప్పనిసరిగా మీ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది గంగాధర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాయచోటి ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు**



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** రాయచోటి ఘాట్‌లోని ఐదవ మలుపు వద్ద బుధవారం మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. రాయచోటి నుండి కడప వైపు వెళ్తున్న లారీ (నంబర్ జిజె 06 బిటి 0356), ఎదురుగా వస్తున్న బైక్ (నంబర్ కెఏ03 హెచ్ఎఫ్ 9016)ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్కిరెడ్డిపల్లె మండలం, డి. రామాపురంకు చెందిన కొప్పుల లక్ష్మయ్య (69) అక్కడికక్కడే మృతి చెందారు.ఆయనతో పాటు బైక్ లో కూర్చున్న కొప్పుల ఈశ్వరయ్య (41) స్వల్ప గాయాలతో తప్పించుకోగా, లారీ డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ సి.ఐ. బాలమద్దిలేటి యస్.ఐ. శ్రీనివాసుల రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నప్పటికీ, ఘాట్ రోడ్డులో మలుపు వద్ద వేగం నియంత్రించకపోవడమే ప్రమాదానికి దారి తీసిన అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అమ్మవారిశాలలో శారదాదేవి అలంకారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం మూడవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు ఉదయం లక్ష్మీనారాయణ హోమము, శ్రీ సుదర్శన హోమము, శ్రీ మహా నారాయణ హోమము, శ్రీ సూక్త, పురుష సూక్త హోమము, ధన్వంతరి హోమము, శ్రీ వాసవీ మాత మూల మంత్ర నిత్య హోమం, ధన్వంతరి యంత్రార్చన, రాత్రి దీక్షా హోమము, శ్రీగణపతి యంత్రార్చన, స్వర్ణ చత్రమేరువుకు గంధం తో అర్చన, శారదా దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సూర్య
www.suryaa.com



# పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

### ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలి
### జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు చంద్ర నాయక్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంట సాగు చేసిన వెంటనే తమ సమీప సచివాలయంలోకి వెళ్లి అంటున్నావ్ మోదును చేయించుకోవాలని, పంటకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడాలని తెలుసుకోవాలని వ్యవసాయశాఖ సంచాలకులు చంద్రనాయక్ పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో జరుగుతున్న పొలం పిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుల చంద్రనాయక్ ఆకస్మికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు ఆయన మాట్లాడుతూ పంట నమోదు గురించి మరియు పంటల యాజమాన్య మెళకువల గురించి మరియు ఏఏ పంటకు ఎంత మోతాదులలో ఎరువులను వాడాలి, మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకుంటే పెట్టుబడి తగ్గించి దిగుబడులను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు ను చేసుకోవాలని పంట నమోదు చేసుకోవడం వలన కలిగే ఉపయోగాలును రైతులకు తెలిపారు. పంట నమోదు కార్యక్రమం ఈనెల 30వ తేదీ చివరి తేదీ అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణ రెడ్డి, టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, పశువైద్యాధికారి ఫణింద్ర రెడ్డి, గ్రామ ఉద్యానసహాయకురాలు మాధవిలత, రైతులు పాల్గొన్నారు.

# పెద్దకంపల్లి గ్రామంలో ప్రజల సమస్యలపై సమీక్ష నిర్వహించిన గంధం మోహన్ బాబు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం ఇప్పెంట -2 గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దకంపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులు, ప్రజల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పుత్తా నర్సింహారెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు నాగిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు నిర్వహించారు. ప్రజలతో మమేకమై గ్రామాన్ని సందర్శించిన మోహన్‌బాబు ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థులకు చేరుతున్నాయా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను చర్చించడమే కాకుండా, నాయకుల ప్రజానికంతో మమేకతపై ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఐటిడిపి మండల చాంపియన్‌ఎ 217 బూత్ ఇంచార్జి దర్బార్‌భాష, స్థానిక నాయకులు నరసింహనాయుడు, అయ్యవారు, రమణ, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిడి కళాశాలలో ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ డే వేడుకలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఫార్మేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సామాజిక సేవ చేసేందుకు మన కళాశాల ముందంజలో ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఎన్‌ఎస్‌ఎస్ చేరి తమ సేవలను సమాజానికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి ఉత్తమ సేవలు అందించినటువంటి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ కు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### పాల్గొన్న ఎమ్మెల్యే వరద, జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక టిబి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా వద్ది సురేఖ, వైస్ ఛైర్మన్ గా పట్నం లక్ష్మణ్, డైరెక్టర్లు గా మంచి నాగేంద్రమ్మ, వేల్పుల పద్మలత, మార్తల రాధ, వనం రమాదేవి, ముత్యాల పద్మజ, నక్కా రాణి, కొంకి సుమలత, ఇంటి రెడ్డెమ్మ, గొర్ల నరసింహ రావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, యన్నం దిలీప్ కుమార్ రెడ్డి, వెంకటప్ప గారి సుధాకర్, దాదాసాహెబ్ గారి షరీఫ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. మనం ఆహారం తినాలంటే రైతు కష్టం వుందని, కావున ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలని సూచించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు నిజాయితీగా చేసిన వ్యక్తి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వ్యక్తి వరదరాజులరెడ్డి అని కొనియాడారు. నిరంతరం పార్టీ కోసం పని చేసిన వ్యక్తులకే వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గంలో స్థానం కల్పించడం ఆనందకరమన్నారు. ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాల్సిన అవసరం వుందన్నారు. కార్పోరేషన్ ఛైర్మన్ పదవి కూడా జిల్లాకు కేటాయించాలని సిఎం ను కోరామని, ప్రొద్దుటూరు లో అర్హులు వున్నారని, అందరికీ ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వద్ది సురేఖ, వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్ మాట్లాడుతూ తమకు పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, డివైసీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి, సహకరించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కి, కూటమి నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. తమ పనిని నిజాయితీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడిగా వెంకట సురేష్ బాబు ప్రమాణ స్వీకారం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం (ఆర్యవైశ్య సభ) అధ్యక్షుడిగా బుధవారం అయ్యపు వెంకట సురేష్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమును ఆర్యవైశ్యుల అందరి సహకారంతో అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆయన అన్నారు. అందరం కలిసి ఉంటేనే అభివృద్ధి చేయగలమని ఆయన అన్నారు. ఈ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా సహకరించిన ఆర్యవైశ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని మిత్రులు శ్రేయోభిలాషులు, బంధువులు ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో అధ్యక్షుడిగా ఉన్న బన్నూరు కృష్ణమూర్తిని పదవి విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ నూతన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్‌బాబు, కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ్ళ వెంకటసుబ్బయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, యువజన సంఘం కార్యదర్శి దుగ్గిశెట్టి గురవయ్య, ఉపాధ్యక్షులు మాకం సుధాకర్, కోశాధికారి గంగిశెట్టి సతీష్, మాజీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, మాజీ కార్యదర్శి ముచ్చర్ల శేషయ్య, సుంకు శేషాద్రి తదితరులు ఉన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం పాతూరులో వెలసిన చౌడేశ్వరి దేవి బుధవారం దసరా ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు భక్తులకు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయస్థమాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు చౌడేశ్వరి దేవి దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# మహిళా చైతన్యమే దేశ సమగ్రాభివృద్ధి

### వైవియూ అధ్యాపకుడు డా.సురేష్ బాబు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మహిళలు చైతన్య వంతులై దేశాభివృద్ధికి భాగస్వామ్యమైనప్పుడే సమగ్రాభివృద్ధి సాధ్యమని వైవియూ అధ్యాపకుడు డా.సురేష్ బాబు అన్నారు. బుధవారం సమాచార హక్కు చట్టంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి మహిళలు ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. సమాచారం ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటిదని తెలిపారు. అలాంటి సమాచారాన్ని పొందే హక్కు ప్రజలకు కల్పించిన ఆర్టీఐ గొప్ప చట్టమన్నారు. రెండు శతాబ్దల కింద స్వీడన్ దేశంలో ఆర్టీఐ ఏర్పడిందని, భారత దేశంలో 2005లో ప్రారంభమైందన్నారు. ఆర్టీఐ ద్వారా ప్రతి పౌరుడు తనకు కావాల్సిన సమాచారం పొందేందుకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ కమీషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్, పిఎం ఉష పథకం కింద తమ కళాశాల ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎం ఉష కోఆర్డినేటర్ డా.సతీష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.బాలకొండ గంగాధర్, అధ్యాపకులు అరవింద్, రామకృష్ణ, నాగలక్ష్మిదేవి, సుధాకర్, మాధవరావు, కిరణ్మయి, మల్లేశ్వరమ్మ, కేశమ్మ, శ్రీకాంత్, వినోద్, రాజారెడ్డి, ప్రసాద్, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సోమాపురం పంచాయతిలో రేషన్ కార్డుల పంపిణీ



**చాపాడు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సోమాపురం పంచాయతీలో బుధవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వై.వి. సుబ్బారెడ్డి, సోమాపురం కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షులు ఏ. నాగిరెడ్డి,ఏ. లక్ష్మీనారాయణ రెడ్డి, ఏ.మురలీమోహన్ రెడ్డి, లెక్కల శ్రీనివాసులు రెడ్డి, లెక్కల మునిరెడ్డి, డీలర్ మునేశ్వరి మరియు గ్రామ రెవెన్యూ అధికారి పసల సుబ్బన్న పాల్గొన్నారు.

# బాల.గంగమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన బాల.గంగమ్మ (93 సంవత్సరాలు) బుధవారం మరణించడం తో ఆమె కుమారులు శ్రీరాములు,పెద్ద రామాంజనేయులు, చిన్న రామాంజనేయులు,కుమార్తె లు వెంకటలక్షుమ్మ, రామలక్షుమ్మ, రామాంజణమ్మ,గంగాదేవి,గంగా భవాని లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి గ్రామం లోని మృతురాలి నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప లోని ఎల్ వి ప్రసాద్ నేత్రనిధి పంపినట్టు రాజు తెలిపారు. అనంతరం నేత్రదానం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇవ్వడం తో మరణించిన మళ్ళీ జీవించే బృహత్కార్యం నేత్రదానం అని కావున ప్రతిఒక్కరు



నేత్రదానం పై అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 కి సంప్రదించినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించి అంధులకు అమర్చడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు డాక్టర్ వివేకానంద రెడ్డి యాదవ్,డాక్టర్ రామగంగాధర్ యాదవ్,రాధాక్రిష్ణ, ప్రవీణ్, ,నిరంజన్ లు మరియు గ్రామ పెద్దలు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో మాలే గంగమ్మ



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో "మా లే గంగమ్మ ". దేవాలయంలో దేవి శరన్న వరాత్రుల ఉత్సవాలు మూడవరోజు భక్తిశ్ర ద్ధలతో అమ్మవారికి పంచామృత అభిషేకం సహ స్రనామార్చన గాయత్రి నామస్మరణ కుంకుమార్చన, తదితర పూజ కైకర్యాల అనంతరం మాలే గంగమ్మ ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణదేవిగా అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగిందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందుతూ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతు ందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా మహొత్సవంలో భాగంగా శ్రీ భవాని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.బుధవారం ఈ కార్యక్రమానికి ఉభయ దాతలు దుగ్గిశెట్టి వెంకటసుబ్బయ్య సతీమణి అరుణకుమారి సన్స్, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు (కోశాధికారి)సతీమణి లక్ష్మీ మానస సన్స్, భవాని కిషోర్ సతీమణి శివకుమారి సన్స్, బింగి సూర్య నారాయణ సతీమణి సుధామణి సన్స్ , మాకం గురవయ్య సతీమణి సరస్వతి బ్రదర్స్ పాల్గొన్నారు. అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యాపు వెంకట సురేష్ బాబు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసా దలను అందజేశారు.ఉత్సవాలలో ఆర్య వైశ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తాడిగొట్ల పంచాయతీ కృష్ణాపురంలో రైస్ కార్డుల పంపిణీ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల పంచాయతీ కృష్ణాపురంలో రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ కార్డుల ద్వారా స్వైపింగ్ పద్ధతిలో బియ్యం పొందవచ్చని, ఇకపై వేలిముద్రల (ఫింగర్‌ప్రింట్) సంబంధిత సమస్యలు ఎదురవకుండా, మరింత సులభంగా నిత్యావసర సరుకులు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, తాడిగొట్ల పంచాయతీ సర్పంచ్ ఎర్రగుంట్ల ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు, జి. కొండయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు మార్గనిర్దేశం చేశారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ ,శానిటేషన్ కార్మికులపై స్పందించిన ఎంపీ గారికి అభినందనలు సిఐటియు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పులివెందుల ,జమ్మలమడుగు, ప్రొద్దుటూరు కమలాపురం పోరుమామిళ్ల ,జమ్మలమడుగు, బద్వేలు, కడప, జిజిహెచ్ ప్రాంతాల్లో ప్రభుత్వ హాస్పిటల్ లో సెక్యూరిటీ ,శానిటేషన్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో జీవో నెంబర్ 549/ ప్రకారం 16,000/ ఇవ్వాల్సి ఉండగా, కేవలం 10000/ వేల నుంచి 12000/ మధ్యలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పటికి కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేశారని ఆరోపించారు. ఈ తరుణంలో కొత్త అగ్రిమెంట్ ప్రకారం 18600/ ఇవ్వాల్సి ఉండగా కేవలం 11000 /వేల నుంచి 12000/వేలు మాత్రమే ఇస్తున్నారని ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిం దన్నారు. 18/ 9/ 2025న ఎంపీ గారి దృష్టి తీసుకెళ్లగా, 20/9/ 2025న ముఖ్యమంత్రి గారికి ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి ,కలెక్టర్ గారి దృష్టికి ,ఎం పీ గారు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ తరుణంలో కాంట్రాక్టర్లు కొంత చలనం వచ్చిందని తెలిపారు. ఇదే తరుణంలో పీఎఫ్,, ఈఎస్ఐ పోను, కొత్త అగ్రిమెంట్ ప్రకారం 13960/ రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సెక్యూరిటీ లాగానే శానిటేషన్ కార్మికులు కూడా కొత్త కాంట్రాక్టర్ ఇదే స్థాయిలో ఇవ్వాలని కోరారు. లేబర్ లాస్ ప్రకారం కార్మి కులకు అందాల్సినటువంటి అన్ని రకాల బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. కార్మి కులకు జరుగుతున్న అన్యాయాలపై రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వ ర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# డ్రైవర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పక అమలు చేయాలి

**హెవీ డ్రైవర్ల పలు సమస్యలపై కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రం అందించిన డ్రైవర్లు.**

**ఇచ్చిన హామీలను నెరవేర్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామన్న హెవీ డ్రైవర్లు.**

**జయహెూ రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" కడప జిల్లా ఇన్చార్జి కంబటి హరిబాబు**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన డ్రైవర్లకు సంబంధించినటువంటి హామీలను తప్పక అమలు చేయాలని "జయహెూ రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" కడప జిల్లా ఇన్చార్జి కంబటి హరిబాబు పేర్కొన్నారు.బుధవారం ఉదయం పులివెందులలో కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి నీ కలిసి డ్రైవర్లకు ఉన్న పలు సమస్యలను వివరిస్తూ..సంబంధిత అర్జీని ఇవ్వగా ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ పార్టీ డ్రైవర్ల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.అనంతరం జయహెూ రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కడప జిల్లా ఇన్చార్జ్ హరిబాబు మాట్లాడుతూ...గత సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నేడున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రవాణా కార్మికులకు సంబంధించినటువంటి పలు హామీలు ఇచ్చి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని,అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న భారీ వాహనాలు నడిపే ఏ ఒక్క డ్రైవర్ కూడా న్యాయం చేయలేదన్నారు.నేడున్న సమాజంలో అత్యవసర నిత్యవసర సరుకులు సరఫరా చేసే హెవీ డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ..కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని తమకు మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలలో ఈ అంశాలు ఉన్నాయి..అందులో ఒకటి డ్రైవర్ సాధికార సంస్థ పెట్టి,ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్,విద్యా రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామనీ,రెండవది ప్రతి డ్రైవర్ ను ఓనర్ చేసే విధంగా 4 లక్షల రూపాయలు సబ్సిడీ ఇచ్చి,5 శాతంతో మంజూరు చేస్తామన్నారు,ఇక మూడవ హామీ బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో డ్రైవర్,టాక్సీ డ్రైవర్ తోపాటు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్కరికి సంవత్స రానికి రూ.15000/- ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి మీరు కేవలం సొంత ఆటో కలిగిన డ్రైవర్లకు మాత్రమే15 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించడం కూటమి మోసాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు.అంతేకాకుండా చంద్రన్న బీమా మరలా తీసుకొచ్చి 10 లక్షల ప్రమాదమ బీమా అందిస్తామనీ ప్రబల్బులు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా రవాణా రంగ కార్మికులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఈ కూటమి నాయకులంటూ మండిపడ్డారు.వాహనాల కొనుక్కునే ఆర్థిక స్తోమత లేక లైసెన్స్ ఆధారంగా డ్రైవింగ్ చేస్తున్నామని డ్రైవర్లను కూడా ప్రభుత్వం గుర్తించాలని నిరసనలు తెలియజేస్తూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రైవర్ల తరఫున ఈ నెల 22వ తేదీ అనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశామని,ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలా కాని పక్షంలో జయహెూ రథసారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు,ర్యాలీలతో పాటు రాష్ట్ర బంద్ కూడా పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు.



## సమాజ హితమే జాతీయ సేవా పథక లక్ష్యం

**ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సమాజ హితమే జాతీయ సేవా పథకం ప్రధాన లక్ష్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. బుధవారం కళాశాలలో 57వ జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, సేవా తాత్పర్యాన్ని అలవర్చుకోవాలని విధ్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే దేశ సమగ్రత, ఔనత్యానికీ ప్రతిగా నిలవాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి దినోత్సవ విశిష్టత, సేవలపై మార్గనిర్దేశం చేశారు. డా.మల్లేశ్వరమ్మ విధ్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల వైఎఆర్సీ కోఆర్డినేటర్ సుధాకర్, అధ్యాపకులు నాగలక్ష్మిదేవి, కిరణ్మయి పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి అలంకరణలో పార్వతీ దేవి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, గంగనపల్లి గ్రామములో వెలసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము నందు తేది 24.09. 2025 బుధవారము శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ మహా లక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉభాయ దారులైన టి. మహేంద్ర బాబు జి. మల్లి కార్జున (భజంత్రీలు) మరియు వారి కుటుంబ సభ్యులు వేదం పండితుల అధ్వ ర్యంలో శ్రీ మహా లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు చేయగా.అనం తరము ఆలయ కార్య నిర్వహణాధికారియం. క్రిష్ణ నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు శిరి రెడ్డి రాజారెడ్డి ఉభాయదారులకు అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసా దాలు అందచేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమములో ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది మరియు భక్తులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రైవేటు టీచర్లను మానసిక క్షోభకు గురిచేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా లో ప్రైవేటు టీచర్లకు దసరా సెలవులు ఇవ్వకుండా వేధిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆర్జేడీ కార్యాలయం ఏవో కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లను దసరా సెలవులలో తప్పకుండా రావాలని బాలంతం చేసున్నారని రాకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు .కడప లో చైతన్య,నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థలు వర్క్ షాప్ పేరుతో ఊరి చివర విద్యా సంస్థల బ్రాంచ్ లలో వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు పాఠశాలలకు స్కూల్ వర్క్ పేరుతో రావాలని చెబుతున్నారని అన్నారు.సంబంధిత విద్యా శాఖ అధికారులు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ ఎదేచ్ఛగా వర్క్ షాప్,స్కూల్ వర్క్ జరుపుతున్నా పట్టించుకోలేదు అన్నారు.ప్రైవేటు టీచర్లను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అన్నారు.ఓవర్ డ్యూటీ చేయించుకునే వీరు కనీసం పండుగ పూట బోనస్ లు కూడా ఇవ్వరని కానీ పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర మాత్రం ఉపాధ్యాయులదే అన్నారు.శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు.ప్రైవేటు టీచర్లకు సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్న పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఆం దోళన చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# మాచనపల్లెలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

## – తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు మండల పరిధిలో 15,722 స్మార్ట్ కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. ఈ రేషన్ కార్డులను కార్డుదారులకు ఆయా సచివాలయ పరిధిలో అందుబాటులో ఉంచామని అన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లే కార్డుదారులకు రేషన్ కార్డులను అందించి వారి వేలిముద్రలను నమోదు చేసుకుంటారని తెలియజేశారు. వీటికి క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఆయా సచివాలయ పరిధిలో సచివాలయ ఉద్యోగులు కార్డుదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, సర్పంచి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి, సాయి ప్రతాప్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# దోషిగా కుర్చీకి వేలాడడానికి సిగ్గుండాలి

## ఎవరెన్ని కుట్రలు పన్నినా రెడ్డప్ప గారి కుటుంబానిదే ఆధిపత్యం – కార్పొరేషన్ ఎన్నికల్లో అవినీతి నాయకులు ఓట్ల కోసం వస్తే తరిమికొట్టాలి – టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని కోర్టు మేయర్ ను దోషిగా నిర్ధారించినా కుర్చీ కోసం ప్రాకులాడడానికి సిగ్గుండాలని, మేయర్ సురేష్ బాబు తీరుపై టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి పరోక్షంగా మండిపడ్డారు. ద్వారకా నగర్ లోని ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం తెలిసిన వ్యక్తిగా అవినీతి ఆరోపణలపై రాజీనామా చేసి తన నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలే తప్ప, కుర్చీ కోసం కోర్టులకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. మేయర్లుగా ఉన్న వ్యక్తులు అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదు చేయగా ఆయనను తొలగించడం జరిగిందని, న్యాయస్థానానికి వెళ్లి స్టే తెచ్చుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కార్పొరేషన్ లో అవినీతి జరిగింది న్యాయస్థానంలో రుజువు కావడంతో ప్రభుత్వం మేయర్ పదవి నుండి ఆయనను తొలగింప చేసిందని, ఇక ఏ న్యాయస్థానానికి వెళతారని నిలదీశారు. ఇక కోర్టుకు వెళ్లే అవకాశం లేదన్నారు. తప్పు వేరు, అవినీతి వేరు, కార్పొరేషన్ వారి అవినీతితో కంపు కొడుతుంది అని చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికలకు ఆరు నెలల వ్యవధి ఉందని, అలాగే కుర్చీకి అంటిపెట్టుకొని ఇంకాస్త అవినీతి తో సొమ్ము వెనకేసుకుందామని ఆలోచిస్తున్నారేమో అని ఆయన అనుమానాన్ని వ్యక్తపరిచారు.కార్పొరేషన్ ఎన్నికల్లో అవినీతి నాయకులు ఓట్ల కోసం వస్తే,




ప్రజలు తరిమికొట్టాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు టిడిపి అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఈనెల 28న ఉదయం 10 గంటలకు షామీ రియా, లా కాలేజీల వద్ద బ్రిడ్జి లా నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహిస్తున్నామని అన్నారు. అసమ్మతి వాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఆధిపత్యం రెడ్డప్ప గారి కుటుంబానిదే అని ఒక ప్రశ్నకు సూటిగా బదులిచ్చి, పార్టీలో అసమ్మతి నాయకుల తీరు పై నీళ్లు చల్లారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సూర్యనారాయణ రెడ్డి, నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 26న పెండింగ్ ప్రాజెక్టులపై రైతు సంఘం క్షేత్రస్థాయి పర్యటన

## చింతకొమ్మ దిన్నె మండలం మండలంలో విలేకరుల సమావేశంలో వెల్లడి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి ఈనెల 26న కడప జిల్లాలో ఇరిగేషన్ పెండింగ్ ప్రాజెక్టులపై క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుల వాస్తవిక పరిస్థితిని అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి తెలిపారు. సీ.కే.దిన్నె మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ, రాయల సీమలో దశాబ్దాలుగా నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులకు సరైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బడ్జెట్‌లో సరిపడ నిధుల కేటాయింపులేదని, ఇది ప్రాంత అభివృద్ధికి ప్రధాన అవరోధమని చెప్పారు.గుర్రం గుంపు స్టాక్ పాయింట్ వంటి ప్రాంతాల్లో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిపై రైతు సంఘం అధ్యయనం చేయనుంది. ఈ పర్యటనలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, మండల అధ్యక్షుడు చిన్న సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తిసుకోవాలి

## యూనిట్ అధికారి సుబ్బరాయుడు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దోమలు కుట్టకుండా , ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలనీ సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు అన్నారు. పట్టణం లోని గాండ్ల వీధి సచివాలయం పరిధిలోని బంకపాలెం దిగువ పాలెం లలో బుధవారం లార్వా జ్వరం ఇంటింటి సర్వే జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మట్లాడుతు మలేరియా డెంగు చికెన్ గునియా బోధకాలు మెదడు వాపు వ్యాధులు వైరల్ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు దోమలు కుట్టకుండా పుట్టకుండా ఉండాలి . నీళ్లు నిలువ ఉండే డ్రమ్ములు తొట్లు బకెట్లు టెంకాయ చిప్పలు, కుండలు, పూల కుండీలు కూలర్లు వీటివల్ల మనకు ప్రమాదాలు ఉన్నాయి కాబట్టి వారంలో రెండు రోజులు వీటిని శుభ్రపరిచి ఆరబెట్టి వాడుకోవలెను అలాగే దోమతెరలు వేసుకోవాలి నిండు వస్త్రములు ధరించి పడుకోవాలి వేపాకు పొగ వేసుకోవలెను వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు.కార్యక్రమములోఎమ్ పి హెచ్ ఎ సొద్దల శ్రీరామయ్య ఎఎన్ఎం ఆశలు పాలుగొన్నారు

# మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

## తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, అదే విధముగాదేశం బాగుంటుందని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు మండలంలోని తిప్పనపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్ లో బుధవారం స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు తిరుపతిరెడ్డి, వైద్య అధికారి రాజేష్ కుమార్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఆహార అలవాట్లు ,పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్యాన్సర్కు భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రాథమిక దశలోనే చికిత్స చేయించుకుంటే ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా కాన్పులు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి మాట్లాడుతు బద్వేల్ మండలంలో జ్వరాలు పూర్తిగా కంట్రోల్లో ఉన్నాయన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కాకుండా ప్రతిరోజు ఆశాలు సిబ్బంది చేత లార్వా, ఫీవర్ సర్వేలు చేయిస్తునమనారు. మురికి



కుంటల వద్ద ఆయిల్ బాల్స్, బ్లీచింగ్, అప్డేట్ను చల్లిస్తున్నామన్నారు. అనుమానం ఉన్నచోట్ల రక్తపరీక్షలు (బీఎస్) తీస్తున్నామన్నారు. ఇంటింటి సర్వేలు జరపడమే కాకుండా పల్లెల్లో ప్రజలకు దోమల పట్ల అవగాహన నిర్వ హిస్తూ వారిని చైతన్యం పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఎమ్ హెూ శంభో ప్రసాద్, సి హెచ్ వో చంద్రావతి ,సూపర్వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది వీరి జనార్దన్ రావు ,సిహెచ్ఓలు ప్రభావతి ,శుభలేఖ, శిరీష, ఏఎన్ ఎం మల్లీశ్వరి ఆశాలు ఈ శిబిరంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వివిధ జబ్బులకు పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
గురువారం
25 సెప్టెంబర్ 2025

# లోక కళ్యాణ మేళా పి.యం.స్వానిధి 2. 0 కార్యక్రమనికి అపూర్వస్పందన

### కడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్.. - బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్.. - మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..

**బద్వేల్ మేజర్న్యూస్ :** లోక కళ్యాణ మేళా పి.యం.స్వానిధి 2. 0 కార్యక్రమనికి అపూర్వస్పందన వచ్చిందనికడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్.బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సంయుక్తంగా తెలిపారు.బద్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద గల గాంధీ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద లోక కళ్యాణ మేళ పి.ఎం.స్వానిధి 2. 0 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు వైయస్సార్ కడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి విక్రయ దారులు ,చిన్న వ్యాపారస్తుల అభివృద్ధి కోసం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పథకం వీధి వ్యాపారుల సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది వ్యవస్థాపకత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ నైపుణ్యాలు మరియు మార్కెటింగ్‌పై దృష్టి సారిస్తుందిలి .ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ భాగస్వామ్యంతో వీధి ఆహార విక్రేతలకు ప్రామాణిక పరిశుభ్రత మరియు ఆహార భద్రత శిక్షణలు నిర్వహించబడతాయిఅని వీధి వ్యాపారులు మరియు వారి కుటుంబాల సమగ్ర సంక్షేమం మరియు



అభివృద్ధిని నిర్ధారించడానికి, నెలవారీ లోక్ కళ్యాణ్ మేళాల ద్వారా 'స్వానిధి సే సమృద్ధి' అంశాన్ని మరింత బలోపేతం చేస్తారుప్రస్తుతం దీనిని పీఎం స్వానీ ది 2. 0 గా మార్చి మొదటిసారి లోన్ 15, 000 రూపాయలు, రెండవసారి 25, 000/- మూడవసారి 50వేల రూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు . చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారులి ఈకార్యక్రమానికి స్ట్రీట్ వెండింగ్ కమిటీ మెంబర్ లు పట్టణంలోని బ్యాంకర్లు , సీఎంఎం, సి ఓ లు , ఆర్పీలు , మహిళలు ,వీధి వ్యాపారులు ,చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు. .

## కె వి సుబ్బారావును ఘనంగా సన్మానించిన వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు

**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేల్ మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కెవి సుబ్బారావు శ్రీమతి శర్వాణి బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే వి సుబ్బారావును సాంప్రదాయం మేరకు అరవైశ్య వర్తక సంఘం కమిటీఆహ్వానం మేరకు అమ్మవారి సన్నిధికి విచ్చేసిన మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కేవీ సుబ్బారావు దంపతులను ఘనంగా ఆహ్వానించి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి న పురోహితులు ఆశీర్వచించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి కురిమి శ్రీనివాసులు ట్రెజరర్ భూపాలం నాగరాజు అమ్మవారి సన్నిధిలో మాజీ వర్తక సంఘం అధ్యక్షుడు దంపతులను ఘనంగా దృశ్యాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయ పద్ధతిలో భాగంగా స్థానిక అమ్మవారి శాల వర్తక సంఘం అధ్యక్షునిగా పనిచేసిన వారిని దసరా ఉత్సవాలలో గౌరవప్రదంగా పిలిపించి వారికి సన్మానం చేయడం పరిపాటిగా



జరుగుతుందన్నారు అందులో భాగంగా మాజీ అధ్యక్షులు కే వి సుబ్బారావు దంపతులను సన్మానించాలన్నారు. మాజీ అధ్యక్షు డు దేవి సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రవర్తక సంగం ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మా దంపతులకు ఆర్యవైశ్య వర్ధక సంఘం కమిటీ అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోచిన్ని నరసింహ గుబ్బ వెంకటసుబ్బయ్య నాగరాజు తుమ్మల పేట వెంకటసుబ్బయ్య సకల గోవిందస్వామి దర్శసుబ్రహ్మణ్యం తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ముఖద్వారం ఏర్పాటు




**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** సింహాద్రిపురం మండలం నిడివెలగల ఆంజనేయ స్వామి ఆలయం మరియు హిమంకుంట్ల క్రాస్ రోడ్డు నందు రూ 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ముఖ ద్వారం. ఆర్చి. కీ బుదవారం ఆలయ ధర్మకర్త సాకం లక్షీ నారాయణరెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 అడుగుల ఎత్తులో 50 అడుగులు వెడల్పు 3 అడుగుల పొడవు తో ముఖద్వారం నిర్మించి పిల్లర్ పైభాగం.ప్రో క్లిన్ తో ఏర్పాటు చే యడం జరిగింది దీంతో ప్రాంతం నకు కొత్త శోభ వచ్చిందన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సాకం కమలనాథరెడ్డి కుటుంబ సభ్యులు మీడియా ఇన్చార్జీ యాగంటి బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో 59 కులాల అభివృద్ధి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధికార ప్రతినిధి ఎదురూరు బాబు

**కడప టౌన్,మేజర్న్యూస్ :** 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం హర్షనీయ మని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు అన్నారు.నగరంలోని కాగితాలపెంట నందున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి కార్యాలయం లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం.రమేష్ మాదిగ ఆదేశాల మేరకు కడప నగర నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి ఎంఆర్పీఎస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. 70 సంవత్సరాల పైబడి ఎస్సీ రిజర్వేషన్ మాదిగలకు అందక అభివృద్ధి చెందలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఎస్సీలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందుతా యన్నారు.మాదిగల పెద్దన్నగా సీఎం ను రాష్ట్రంలో ఉన్న మాదిగలందరు కొనియాడుతున్నారని చెప్పారు. కడప జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు గ అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కడప నగర అధ్యక్షుడు గా పైయింటి సునీల్ కుమార్, కడప నగర



కార్యదర్శి గా సమగాల్ల రాజు, కడప జిల్లా గౌరవ అధ్యక్షులు గా చిట్వేల్ చిన్న సుబ్బయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కడప నగర అధ్యక్షుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ మాదిగల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.తనను కడప నగర అధ్యక్షులు గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు, జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింహాద్రిపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సింహాద్రిపురంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి తుంగభద్ర ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహద పడతాయి.ఏ టి ఎమ్ కార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయి. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వడం జరిగింది..గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్ధారణతో, బయో మెట్రిక్ ధృవీకరణ ద్వారా కార్డుల పంపిణీ పూర్తయింది. పేద ప్రజలకు నమ్మకాన్ని, సురక్షిత పాత్రికేయాన్ని కలిగిస్తుందని మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం తాసిల్దార్ సాయినాథ్ రెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ హరిబాబు వీఆర్వో పుష్పరాజు సింహాద్రిపురం మండల కూటమి నాయకులులి పుప్పాల శ్రీధర్ రెడ్డి , పి వై సుదర్శన్ రెడ్డి, పిజి గోపాల్ రెడ్డి గజ్జల సునీల్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి ,చర్మలా రఫీ,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితి లో ఉన్నవారికి రక్తదానం ఒక సంజీవిని అసోషియేట్ డీన్ డాక్టర్ మాధవ



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ పరిసరాల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవం" సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'రక్తదాన శిబిరాన్ని బుధవారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం ద్వారా, అవసరంలో ఉన్న ఎంతోమందికి రక్తదానం ఒక సంజీవిని అని అలాగే వారికి పునఃర్జన్మ ఇచ్చి ప్రాణ దాతలు అవుతారని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని, కొత్త రక్తం ఉత్పత్తి అవ్వడానికి సహాయపడుతుందని ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఔత్సాహికులైన కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు 17 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్.భార్గవ్,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కుమారి. మాధవి, కళాశాల సూపరింటెండెంట్ శివరామిరెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



**పులివెందుల మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వ నాథ్ ను దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొన్నిచోట్ల గుర్తుతెలియని వ్యక్తులుఏసుప్రభు విగ్రహాలు, పగలగొడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. దళితులపై కూడా దాడులు జరుగుతున్నాయని వాటిని కూడా అరికట్టాలని ఆయనను కోరారు.

# మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లో ఫ్రెషర్స్ డే మరియు యన్ ఎస్ ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పి. నారాయణ రెడ్డి యన్ ఎస్ ఎస్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజంలో సామాజిక సేవ యొక్క ఉపయోగాన్ని, అలాగే విద్యార్థులు యన్ ఎస్ ఎస్ లో భాగమైతే పొందే ప్రయోజనాలను గురించి వివరించారు. ప్రతి విద్యార్థి యన్ ఎస్ ఎస్ లో చేరి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు.తర్వాత ఫ్రెషర్స్ డే కార్యక్రమం ప్రిన్సిపాల్ డా.పి.నారాయణరెడ్డి అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఆయన కళాశాల ప్రొఫైల్ ను పరిచయం చేసి, విద్యార్థి జీవితం అనేది భవిష్యత్తు విజయానికి బలమైన పునాది అని, ఈ దశలో సంపాదించే విజ్ఞానం, నైపుణ్యం, అనుభవం జీవిత నిర్మాణానికి దోహదం చేస్తాయని వివరించారు. క్రమశిక్షణ, అంకితభావం, కృషితో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆయన సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్ కళాశాల ప్రవర్తనా నియమావళి (కోడ్ అఫ్ కండక్ట్) మరియు జీడీసీ మైదుకూరు ప్రత్యేకతలను వివరించారు. అంకితభావం కలిగిన అధ్యాపకులు, విద్యార్థులకు లభించే మార్గదర్శకత్వం, అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రస్తావించారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధికి అన్ని రకాల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. వి. కృష్ణారెడ్డి సమన్వయం వహించగా, వేదిక అలంకరణ మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ను తెలుగు విభాగం లెక్చరర్ శ్రీమతి అనురాధ లక్ష్మి నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను పాటలు, నృత్యాలు, స్కిట్లు, సందేశాల ద్వారా ప్రదర్శించి అందరినీ అలరించారు.

# నూతన ఎస్ 5 కిడ్స్ మెన్స్ వేర్ షాపును ప్రారంభించిన కొండపల్లి సుబ్బారావు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కాంప్లెక్స్ నందు నూతనముగా ఎస్ 5 కిడ్స్ మెన్స్ వేర్ షాపునుఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు కనుమల్లపూడి వరప్రసాద్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండపల్లి జన సుబ్బారావు మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో ఎస్ 5 కిడ్స్ మెన్స్ వేర్ నూతన షాపును వల్లం కొండ సూర్యఏర్పాటు చేయడం జరిగిందిఅని వర వ్యాపారం అమ్మవారి ఆశీస్సు లతో దినదినాభివృద్ధి చెరిగి బద్వేల్ పట్టణంలో నెంబర్ వన్ రెడీమేడ్ షాపుగా వ్యాపార రంగంలో అధిగమించాలని ఈ సందర్భంగా తెలిపారు ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పలువురు ప్రముఖులకు షాప్ యజమాని వల్లంకొండు సూర్యనారాయణ అనంతరం ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవిని శాలవాకప్పి ఘనంగా సన్మానించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన పలువురిని సాధార్వంగా ఆహ్వానం పలికి శాలువతో సత్కరించి ప్రత్యేక చందన తాంబూలాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో బాలాజీ గ్రూప్ నుండి కె,వి సుబ్బారావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చాపాడు మండలం అన్నారం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పల్లవోలు సుధాకర్ రెడ్డి బుధవారం విజయవాడ రైతు శిక్షణా కేంద్రంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా సుధాకర రెడ్డి మాట్లాడుతూ నేడు ఈ వేధిక పై పదవీ ప్రమాణం చేయడానికి కారణమైన కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి, డిప్యూటీ సి.ఎం పవన్ కల్యాణ్, యువనేత నారా లోకేశ్,అందుకు సహకరించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మరియు ఏలూరు పార్లమెంట్ సభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పుట్టా మహేష్ కు మనస్ఫూర్తిగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. 1977 సంవత్సరంలో పుట్టి పురుడు పోసుకున్న ఈ నీటిపారుదల అభివృద్ధి సంస్థ క్రింద ఇప్పటి వరకు సుమారు 8 లక్షల 25 వేల ఏకరాలకు సాగు నీటిని అందించి సుమారు1000 కి పైగా పంపింగ్ స్కీముల ద్వారా నీటిని అందించడం జరుగేదని.ఐతే సదరు 1000 స్కీముల్లో ప్రస్తుతం 160 మాత్రమే పూర్తి స్థాయిలో పనిచేస్తూన్నాయని, తక్కిన వాటిల్లో 300 వరకు పాక్షికంగా పని చేస్తున్నాయని.మిగిలిన సుమారు 600 వరకు పూర్తిగా సిక్ అయి ఉన్నయన్నారు.1977 నుండి పడి లేస్తూ ఎలాగోలా నడిచిన స్కీములు గత 2014-2019 లో కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు సాగు నీటిని అందించి రైతులను ఆదుకున్నారు.2019-2024 వరకు గల వైస్సార్సీపి ప్రభుత్వం పుణ్యమా అని చతికిల పడ్డాయి. ఇప్పుడున్న ప్రభుత్వం తిరిగి గాడిన పెట్టె ప్రయత్నంలో భాగంగా గత 2 సంవత్సరాల నుండి జీత భత్యాలు లేని ఉద్యోగులకు ప్రస్తుత ఛైర్మెన్ లీలకృష్ణ ప్రయత్నం వల్ల 10 కోట్ల రూపాయలు ఇచ్చి 2025 ఫిబ్రవరి వరకు జీతాలు చెల్లించి ఆదుకున్నారు.ఇప్పుడున్న బోర్డ్ సభ్యులు, అలాగే ఛైర్మన్ ఆధ్వర్యంలో సంస్థను ముందుకు నడిపించడంలో సమిష్టి బాధ్యతలతో ,ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి పాడై పొయిన స్కీముల్ని రిపేరు చేయించి, అవసరం ఉన్న చోట కొత్తవి నెలకొల్పి రైతుల్ని మరింతగా ఆదుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు. అంతే కాకుండా సుధాకర్ రెడ్డితోపాటు ఇంకొంత మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోర్డ్ ఛైర్మెన్ వేగుళ్ల లీలకృష్ణ, మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ, హిందూ పురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి, విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని చిన్ని, కుప్పం ఇంచార్జి, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పుల్లారెడ్డిపల్లి లోవైద్య శిబిరం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పుల్లారెడ్డిపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ నందు' స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం లో బుధవారం వైద్య శిభిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ముంధుగా ఈ కార్య క్రమాన్ని వైద్య అధికారి డా.శైలజ మరియు స్థానిక టిడిపి నాయకుడు రామకృష్ణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య వంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో అందరు కలిసి ప్రతిజ్ఞ చేసారు.ఈ శిభిరం లో అధిక రక్తపోటు, మధు మేహం, క్యాన్సర్, గర్భిణులు కి,బాలింతలకి పరీక్షలు జరిపి,మందులు అందచేసి,చిన్నపిల్లలకి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగినది. ఈ నెల 29 తేదీన కలస పాడు పీహెచ్ లో మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయడము జరుగుతోందని , అన్ని వైద్యనిపుణులు వస్తారని అని డా.శైలజ మరియు సాయి తేజ తేలిపారు.ఈ కార్య క్రమం లో సి హెచ్ ఓ వెంకటసుబ్బమ్మ, ఎం ఎల్ హెచ్ పి హేమావతి,,ఆరోగ్య సహాయకులు రామతీర్థం , ఏఎన్ఎం జ్యోతి , ఎం ఎల్ హెచ్ పి హైమవతి, ఏఎన్ఎం లు,104 సిబ్బంధి మరియు ఆశాలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇప్పపెంట-2 గ్రామపంచాయతీలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఇప్పపెంట-2 లో బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని పెదకాంపల్లి రేషన్ షాప్‌లో నూతనంగా తెలుగుదేశం పార్టీ ఆవిష్కరించిన రేషన్ కార్డులను లబ్ధిదా రులకు అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్య క్రమంలో నాగిరెడ్డిపల్లి సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ గంధన్ మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, వీఆర్వో చైతన్య ఆధ్వర్యంలో రేషన్ డీలర్ ద్వారా లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఐటీడీపీ ఛాంపియన్ ధర్బార్ భాష, స్థానిక నాయకులు అయ్యవారు, నరసిం హనాయుడు, అమీర్ భాష, రమణ తదితరులు పాల్గొన్నారు. అనేకమంది లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల పంపిణీతో తమకు ప్రభుత్వం అందించే సేవలు మరింత సులభంగా లభించనున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# దువ్వూరు ఎంపీడీవోగా జె. సుబ్బారెడ్డి బాధ్యతలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల అభివృద్ధి అధికారిగా జమ్మన సుబ్బారెడ్డిబాధ్యతలు చేపట్టారు.దువ్వూరు లో పనిచేస్తున్న ఎంపీడీవో రామకృష్ణ ప్రమోషన్ పై వెళ్లగా, మైదుకూరు నియోజకవర్గ ఉపాధి హామీ ఎపిడిగా పని చేస్తున్న సుబ్బారెడ్డి ప్రమోషన్ పై ఎంపీడీవో గా ప్రభుత్వం నియమించింది. బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో హరికృష్ణ, సుబ్బారెడ్డి కి ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లా డుతూ మండలంలో అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని తెలిపారు. మండలం లోని అన్ని శాఖ అధికారులతో, సర్పంచులతో, ఎంపిటీసీ సభ్యులతో, మండ లంలోని నాయకులు, ప్రజలతో కలిసి పని చేస్తానని తెలిపారు.ఎంపీడీవో సుబ్బారెడ్డి ని డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, పరిపాలనాధికారి వీరారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు

# చాపాడు శాఖ నూతన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు శాఖ నూతన గ్రంథాలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ అధికారి శివశంకర్ రెడ్డి తెలిపారు. పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల ఉత్తర్వుల మేరకు ఆర్సి నెంబర్ 275-బి/2025 సెప్టెంబర్ 10,2025 ప్రకారం నూతన కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కమిటీలో అధ్యక్షులుగా కరీముల్లా,కార్యదర్శి గా ఎం.వి. సుబ్బారెడ్డిని, కొశాధికారీగా పి.మహమ్మద్ రఫి,కమిటీ సభ్యులు గా పోలయ్య,సుబ్బరాయుడు, స్నేహ, గురుస్వామి, గంగ,గోపాల్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాపాడు గ్రంథాలయ నూతన అభివృద్ధి కమిటీ తరపున గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠకులు, విద్యార్థిని/ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో ఈశ్వరి దేవి అమ్మవారు

## పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వామి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేలు మున్సిపాలిటీ మైదుకూరు రోడ్డు లోని. జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు బుధవారము అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నది. శ్రీఈశ్వరీ దేవి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో ఉదయం నుండే. గణపతి పూజ కుంకుమార్చన పంచామృతాభిషేకము నవగ్రహ శాంతి హెూమములతో పాటు శ్రీ అన్నపూర్ణాదేవికి ప్రత్యేక కైంకర్యములతో హెూమ కార్యక్రమములు జరిగినవి . ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఉభయ దాతలుగా పి. నాగభూషణాచారి, నాగేశ్వరమ్మ, పి. నాగేంద్ర చారి వారి శ్రీమతి చంద్రకళ కుమారుడు భార్గవ శ్రీనివాసులు కుమార్తె వెంకట కీర్తన. ప్రత్యేక పూజలు నిర్వహించిరి . భక్తాదులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాలు అన్నియు శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమ కార్య నిర్వకులుగా కమ్మర రాజేష్ కుమార్, చిన్న బ్రహ్మయ్య ఆచారి. సివి నాగేశ్వర రావుతో పాటు కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తజనము అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

# వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## మూడవరోజు అర్ధనారీశ్వర అలంకారంలో వాసవి మాత



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా మూడవరోజు రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు అర్ధనారీశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ, ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే గణపతి హెూమం నవగ్రహ హెూమాలు మరియు విశేష పూజల అనంతరం సాయంకాల సమయాన అర్ధనారీశ్వర దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేయగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

# అన్నపూర్ణ దేవి అలంకారం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవి మాత అన్నపూర్ణ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శరన్నవ రాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. అలాగే ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతులు, హెూమాలు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరుకు చెందిన అర్చకుడు సత్యనారాయణ స్వామి వివిధ దేవతా అవతరాల్లో వాసవిమాతను అలంకరణ చేసి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆవోపా, వాసవి కళ్యాణ మండప కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారి కిడ్నాప్, హత్య కేసును చేదించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ పరిధిలోని బొల్లవరం మునిసిపల్ ప్లాట్స్‌లో నివాసం వుండే కొండా వేణుగోపాల్ రెడ్డి గత శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి రాత్రి అయిన ఇంటికి రాకపోవడం, ఫోన్ స్విచ్ లో ఉన్న నేపథ్యంలో ఇంటికి దగ్గరలో చూడగా స్కూటీ రోడ్డు పైన పడి, స్కూటీ పైన కారం పొడి చల్లి వుండి అక్కడే అతని చెప్పులు కూడ పడి వుండడంతో తన భర్తకు సరిపోని కొంతమంది వ్యక్తులు అప్పుల లాభాదేవిల గురించి కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానిస్తూ ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ సేషన్ నందు అతని భార్య కొండా ప్రమీలా దేవి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు కిడ్నాప్ అయిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడాలనే వుద్దేశ్యంతో ఈ కేసును చాలెంజింగా తీసుకొని ఎలాగైనా అతి త్వరలోనే కేసును ఛేదించాలని తాను డీఎస్పీ భావనని ఆదేశించానని వివరించారు. ఆ తరువాత ఈ కేసును త్వరిత గతిన చేదించాలని డి.యస్.పి, ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. నాగ భూషణ్ అధ్యర్యంలో ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు బి. అరుణ్ రెడ్డి, కె.సి. రాజు, రాజుపాలెం ఎస్సై కె. వెంకట రమణ మరియు సిబ్బందిని పలు టీములుగా నియమించి, నేరస్థలం చుట్టుప్రక్కల మరియు ప్రొద్దుటూరు ఇన్ అండ్ అవుట్ రూట్స్‌లో, చుట్టుప్రక్కల టోల్ ప్లాజా లలో నుండి అనుమానిత వ్యక్తుల ఇళ్ళ వద్ద సి. సి కెమెరాలను పరిశీలించి, ఈ కేసులో కొంతమంది అనుమానితులను గుర్తించి వారి యొక్క మొబైల్ ఫోన్ ల సిగ్నల్స్ ను మరియు గూగుల్ టెక్‌అవుట్స్ ద్వార నిందుతులపై ప్రత్యేక నిఘా ఉంచారని తెలియజేశారు. కాగా గత ఆదివారం చాపాడు గ్రామము వద్ద కుందు నదిలో శవం గుర్తించి శవం ముఖ కవలికలను, వేసుకున్న బట్టలను బట్టి చనిపోయిన వ్యక్తి తన భర్త కొండా వేణుగోపాల్ రెడ్డిగా అతని భార్య గుర్తించిందని తెలిపారు. వెన్నపూస లక్ష్మి రెడ్డి, ఎడమకంటి వెంకట సుబ్బారెడ్డి మరియు కొంత మంది పైన అనుమానం వ్యక్త పరుస్తూ పిర్యాదు చేయగా, ఆ తరువాత ఈ కేసును పలు కోణాలలో విచారించి ఈ కేసులోని ముద్దాయిలను అరెస్ట్ చేశామని వివరించారు. ప్రొద్దుటూరు టౌన్ సాయికుటీర్ రోడ్డు కి చెందిన వెన్నపూస లక్ష్మిరెడ్డి, భాకరాపేట స్ట్రీట్ కు చెందిన ఎడమకంటి వెంకటసుబ్బారెడ్డి, తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా అల్లాదుర్గం కు చెందిన బోయిని నాగేష్ అలియాస్ హర్ష, అదే జిల్లా మర్ది కి చెందిన లైని అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా బాచుపల్లెకు చెందిన చింతల చెరువు ప్రనయ్ కుమార్, హైదరాబాద్ సిటి అమీన్ పూర్, మియాపూర్ కు చెందిన కొత్త శివ ప్రసాద్ అనే ఆరుగురు వ్యక్తులు ఒక మారుతి వేగనార్ వాహనంలో కిడ్నాప్ చేయాలని వేచి చూసి, కొండా వేణుగోపాల్ రెడ్డి ఒక స్కూటర్ లో బజార్ కు వచ్చి తిరిగి ఇంటికి పోతూ ఉండగా, బొల్లవరం లో అతని ఇంటికి సమీపంలో మట్టి రోడ్డు పై పోతూ ఉండగా, అతని పై కారం పొడి చల్లి కాళ్ళ చేతులతో కొట్టి, అరవకుండా నోరు అదిమి పెట్టి, గొంతు మీద కాలు వేసి తొక్కి, చంపి అతని శవంను హైదరాబాద్ కు చెందిన పై నలుగురు వ్యక్తుల ద్వార దువ్వూరు కు పోవు రోడ్డు లో కామనూరు బ్రిడ్జి పై నుండి కుందు నది ప్రవాహములో తోసి హైదరాబాద్ కు వెళ్ళారని వివరించారు. ఆ తరువాత పై ఆరుమంది వ్యక్తులు హైదరాబాద్ లో కలుసుకొని మొబైల్ ఫోన్స్ స్విచ్ ఆఫ్ చేసి తిరుగుతూ ఉండగా, పై ఆరు మంది వ్యక్తులు అరెస్ట్ కావడమే కాకుండా కిడ్నాప్ కు ఉపయోగించిన వేగనార్ కార్ ను మరియు రెక్కి కోసం ఉపయోగించిన లక్ష్మిరెడ్డి యొక్క స్కూటీని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి నుండి టి ఎస్ 08 యుఎల్ 3487 నెంబర్ గల మారుతి వేగనార్ కార్, టిఎస్ 08 ఎఫ్ జే 5419 నెంబర్ గల హెూండా ఆక్టివా 4జీ స్కూటీ, ఆరు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎవరైనా అధిక వడ్డిలకు డబ్బులు ఇవ్వడం, వాళ్ళ నుండి బలవంతంగా డబ్బులు రాబట్టడం, వాళ్ళను అవమాన పరిచే విధంగా మాట్లాడం, తప్పుడు ప్రామిసారి నోట్స్ వ్రాసుకోవడం చేస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణా దేవిగా శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరులోని పడమటి వీధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి గుడిలో నిర్వహిస్తున్న 96వ దశరా శరనవరాత్రి వేడుకలలో భాగంగా 3వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# శ్రీపార్వతిదేవి అలంకారంలో వాసవిమాత



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మూడవ రోజు మైదుకూరు నంద్యాల రోడ్డు లో గల అమ్మవారి శాలలో వాసవిమాత శ్రీ పార్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సభ సంఘం అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు బోయకుంట్ల సత్యనారాయణ శర్మ పర్యవేక్షణలో ఉభయదాతలచే విశేష పూజలు అనంతరం సాయంకాల సమయాన ప్రాదోషకాలాపూజ, జపపారాయణములు, దీక్షహెూమం, దేవి పంచసూక్తహెూమములు నిర్వహించారు. శ్రీపార్వతీదేవి అలంకారంలో వాసవిమాత భక్తులకు దర్శనమివ్వగా భక్తులు వాసవిమాతను నామస్మరణతో అమ్మవారిశాల మార్మోమోగింది. జూటూరు బాల వీరయ్య కుటుంబ ఆధ్వర్యంలో పూల అలంకరణ జరిగింది.మైదుకూరు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనం



**వేముల, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా బుధవారం వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూల అలంకరణ తో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు,ఆర్యవైశ్య సంఘం వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గజలక్ష్మి అలంకారంలో వాసవి మాత దర్శనం

## శరన్నవరాత్రుల్లో మూడవ రోజు ప్రత్యేక పూజలు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడవ రోజు వాసవి మాత గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు, వల్లూరు మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మవారి శాల) బుధవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి మాత దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు..



బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో దేవిఅన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



బద్వేల్ పట్టణంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భాగంగా మూడవరోజు కౌమారి దేవి అలంకారంలో స్వామి వారు దర్శనం ఇచ్చారు

# ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టు లో అక్రమాల్లో భాగస్వామ్యంయిన ప్రధాన సూత్రదారి ఆర్జెడి శామ్యూల్

## ను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సరేండర్ చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాయలం ఎదుట ఆందోళన

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 2024 విద్యా సంవత్సరంలో ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టు భర్తీలో అక్రమాలు పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశ్నిచల్ని ప్రధాన సూత్రదారియిన ఆర్జెడి శామ్యూల్ ను రాష్ట్ర ప్రభుత్వంకు సరెండర్ చేయాలని కోరతూ బుధవారం విద్యార్థి యువజన ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎసి చైర్మన్ ఆర్.యున్.రాజా,వైస్ చైర్మన్ ఎం.అంకన్నలు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం 2024లో ప్రస్తుత పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ పర్యవేక్షణలో ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టుల భర్తీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మూసేసిన పాఠశాలలను ఉపాధ్యాయల పోస్టులు సృష్టించి రోస్టర్ పద్ధతి కాకుండా మతమార్పిడికి ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయుల పోస్టింగ్ ఒకచోట ఇస్తే సొంతంగా ఆర్.సి.యం యాజమాన్యం వారు ఇష్టానుసారంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులను పోస్టింగ్ ఇచ్చారన్నారు. అనేకమార్లు పాఠశాల విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి విచారణ చేయకుండా విచారణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ బలగంతో విధులకు హాజరు కాకుండా ప్రస్తుతం ఎయిడెడ్ ఆర్.సి.యం యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యారన్నారు. ఆర్.సి.ఎం




ఎయిడెడ్ పోస్ట విషయంలో సమాచార హక్కు చట్టం ద్వారా అడుగుతే తన దగ్గర సమాచారం లేదంటూ ఆర్ సిఎం వారి దగ్గర ఇప్పించుకోవాలని హుకుం జారీ చేశారన్నారు. ఇవన్నీ తెలిసిన ప్రస్తుత పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి విధుల చేరినప్పుడు నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాల దగ్గర నుండి లక్షల రూపాయలు డబ్బులు తీసుకుంటూ మరోవైపు రాయలసీమ జిల్లాలో గత సంవత్సరం జరిగిన ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టుల నియమకాలలో కోట్లాది రూపాయలు తీసుకున్నారన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు,, జయవర్ధన్, సుబ్బారాయుడు,శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలి

## డి వై ఎఫ్ ఐ కె.వి.పి.ఎస్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ కె.వి.పి.ఎస్ నాయకులు తెలిపారు .బుధవారం నాడు కలెక్టరేట్ లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు ఈడి రాజ్యలక్ష్మి గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, కె.వి.పి.ఎస్ నగర కార్యదర్శి నరసింహ లు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ లలో భాగంగా కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేస్తామని వారికి ఆర్థిక భరోసా ఇచ్చి స్వయం ఉపాధిని కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇంతవరకు యువతకు రుణాలు లేవు కదా కార్పొరేషన్ లో నిధులు కరువయ్యాయని అన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత వలసలు వెళుతున్నారని బలవన్మరణాలకు పాల్పడు తున్నారని,అన్నారు.ప్రభుత్వం రుణాలు అయిన మంజూరు చేస్తే స్వయం ఉపాధి కింద వ్యాపారం చేసుకొని బ్రతుకూదామన్న లేకుండా పోతుంది అన్నారు.కానీ గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వంలో కూడా ఏ మార్పు లేదని కార్పొరేషన్లు ఖాళీగా ఉంచడం తప్ప అన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్ల కు నిధులు కేటాయించి యువతకు రుణాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామ అన్నారు

# జిల్లా ఎస్పీని కలిసిన పాస్టర్ అసోసియేషన్ సభ్యులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీశ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను బుధవారం కడపఆయనకార్యాలయంలోపులివెందుల .అలయన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ప్రశాంత్ , ఉపాధ్యక్షులు ఉదయ్ కిరణ్ , బ్రదర్ అశోక్ , బ్రదర్ డేవిడ్ , జాయింట్ సెక్రటరీ క్రాంతి కుమార్ లు కలసి ఆయనను దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని ఆయనను కోరారు.

# ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావంతో ముందుకు సాగాలని, పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు సహాయం చేయాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాలనారాయణ మాట్లాడుతూ దేశ పురోగతికి ప్రతి విద్యార్థి తనవంతు సేవ చేయాలని,ఒకరికి మరొకరు సహకరించుకోవడం మానవతా అని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ సమాజం అవసరాలు,సమస్యలను గుర్తించి ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొని సహాయపడాలని వివరించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ టు కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావము విధులు సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి ఆలయంలో హెూమాలు

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, దుద్దే కుటుంబ సభ్యులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు దుద్దే పుల్లయ్య సతీమణి కుమారి మరియు ఇతర ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి హెూమం ,రుద్ర హెూమం వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరుగుతుందని, వాటిలో భాగంగా సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో హెూమ పూజ కార్యక్రమాలు అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నారని, అమ్మవారి ఆశీస్సులు దీవెనలు కలగాలని ప్రతి కుటుంబంలోనూ సుఖ శాంతులు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటూ హెూమ పూజ కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా మహెూత్సవాల్లో ప్రతిరోజు నిర్వహించు అమ్మవారి ఒక్కొక్క రూపాలను ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకుని వాసవి కన్యకా పరమేశ్వరి దీవెనలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆర్య వైశ్యులు ఆర్యవైశ్య సంబంధిత విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిటీ బస్సులను నడపండి

## సీట్ల కోసం ప్రయాణికులకు తప్పని పాట్లు - ఆర్టీసీ ప్రయాణంలో నూతన మార్పులను తీసుకురావాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆర్ సి పి మడగలం ప్రసాద్ నాలుగు లక్షలకు పైబడిన కడప నగరంలో సిటీ బస్సుల అవసరం ఎంతైనా ఉందని, కూటమి ప్రభుత్వం నగరంలో సిటీ బస్సులను ఏర్పాటు చేయాలని, బస్సులలోని సీటు కోసం ప్రయాణికులు తప్పని పాట్లు పడుతున్నారని, ఆర్టీసీ ప్రయాణాల్లో నూతన మార్పులను తీసుకురావాలని,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు.బుధవారం ఆర్టిసి ఆర్ఎంఓ కు తన కార్యాలయం నందు కలసి ప్రయాణికులు పడుతున్న సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్న రోజుల్లో ఆర్టీసీ మాత్రం ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడనే నిలిచిపోయిందని గత నాలుగు దశాబ్దాలకు నేటికీ ప్రయాణంలో ఎటువంటి మార్పు రాలేదని, ఆయన అన్నారు,రోజు రోజుకి జనాభా పెరుగుదలతో ఆర్టీసీ ప్రయాణాలు అధికమయ్యాయని, దీనికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులు తగినన్ని అందుబాటులో లేని కారణం చేతనే బస్సుల కోసం ఎదురుచూపులు, తోపులాటలు, నిలబడుతూ, ఫుట్ పాత్ ప్రయాణాలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న జనాభా రీత్యా కొత్త బస్సులను



అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు,ఎన్నో ఏళ్లుగా బస్సుల కొరత సమస్య వెంటాడుతుందని, కొత్త బస్సులు రాకపోవడం, ఉన్న బస్సులకు కాల పరిమితి అయిపోవడం చేత ప్రయాణికులకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని, తెలిపారు

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కళాశాలలో "ఎడిబుల్ ఫంగల్ కల్చర్ విత్ రెఫరెన్స్ టు మష్రూమ్ కల్టివేషన్" అనే సర్టిఫికెట్ కోసం ప్రారంభించి విద్యార్థులకు వారి చేతుల ద్వారానే పుట్టగొడుగుల పెంపకం దశలలో ఉండే వరి చెత్తను నాన పెట్టడం దాన్ని సరైన మోతాదు వరకు ఆరబెట్టడం తర్వాత పుట్ట గొడుగుల పెంపకానికి అవసరమైన స్పాన్ ఉపయోగించి బెడ్స్ ను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమల సలీం భాష మాట్లాడుతూ బొటని డిపార్ట్మెంట్లో ప్రతి సంవత్సరం పుట్టగొడుగుల పెంపకం పైన విద్యార్థినులకు చక్కటి నైపుణ్యాన్ని అందజేస్తున్నారని తద్వారా తద్వారా భవిష్యత్తులో వీరు సొంతంగా పుట్టగొడుగులను పెంచి ఆదాయం పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం విద్యార్థినులకు హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ద్వారా బెడ్స్ తయారు చేసే చూపించి తర్వాత వారికి హ్యాండ్సమ్ ఎక్స్పీరియన్స్ ద్వారా తయారు చేయించడం జరిగింది. మొదటగా ఈ కార్యక్రమంలో మిల్కీ మష్రూమ్లను తయారు చేయుచున్నారు. ఈ పుట్టగొడుగుల పెంపకంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బెడ్స్ తయారీ అయిన తర్వాత దానిలో స్పాన్ పెరగడానికి దాదాపు 15 నుండి 20 రోజుల కాలం పడుతుందని తెలిపారు ఆ తర్వాత కేసింగ్ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత 15 రోజుల నుండి పుట్టగొడుగులు రావటం ప్రారంభిస్తాయని కోర్సు కోఆర్డినేటర్ అయినా డాక్టర్ పి సుబ్రహ్మణ్యం వివరించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలికి దుగ్గిరెడ్డి రఘు కృతజ్ఞతలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ వద్ది సురేఖ, వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, డైరెక్టర్లు బుధవారం స్థానిక టిబిరోడ్డు లోని మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి వారికి సన్మానం నిర్వహించారు. అనంతరం పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథంలో నడిచి పూర్వ వైభవం సంతరించు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఐ బాలమద్దిలేటిని మర్యాదపూర్వకంగా కలిసిన యం.ఆర్.పి.యస్ సభ్యులు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలమద్దిలేటిని బుధవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం (బొకే)తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా యం. ఆర్. పి. యస్ అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్నెపల్లె మాతయ్య , మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. సంఘపరంగా సమాజ హితం కోసం పనిచేస్తున్న యం. ఆర్. పి. యస్. సభ్యులను ఆయన అభినందించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇంచార్జ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను విడుదల చేయగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష బుధవారం ఉదయం ప్రొద్దుటూరు స్థానిక శ్రీనివాస నగర్ నందు ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా వినియోగదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం విడుదల చేసిందని, రేషన్ షాపుల వద్ద ప్రజలు పడిగాపులు కాసే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందని అయితే దీనిని అధిగమించడానికి అలాగే పారదర్శకంగా వ్యవహరించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోంది, వీటిలో క్యూఆర్ కోడ్ ఉంటుందనీ, ఇది రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచుతుందన్నారు. ఈ కార్డులను పొందడానికి లబ్ధిదారులు కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని, లబ్ధిదారులు రేషన్ కార్డు స్థితిని, డౌన్‌లోడ్‌లను పౌర సరఫరాల శాఖ అధికారిక పోర్టల్‌లో తనిఖీ చేసుకోవచ్చు లేదా డిజిలాకర్‌లోని వారి పత్రాల విభాగం నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. రేషన్ పంపిణీలో పారదర్శకత, సరుకుల సరఫరాను మెరుగుపరచడం ఈ స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం అన్నారు. కేవలం రాష్ట్రానికి చెందిన నివాసితులకు మాత్రమే ఈ కార్డుల ద్వారా ప్రయోజనాలు అంతనున్నాయని పారదర్శకతకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు దోహద పడతాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. కార్డుల పనితీరును, వినియోగాన్ని, వినియోగదారులకు వివరించారు. పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు వెటర్నరీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరంలో వున్న వెటర్నరీ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా.సి. హెచ్. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన మొక్కల నాటకం, స్వచ్ఛత హీ సేవా, రక్తదాన శిబిరాలు, ఆరోగ్యం-పోషకాహార అవగాహన కార్యక్రమాలు వంటి సేవలను అభినందించారు.ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఇందిర సమన్వయం చేశారు, డాక్టర్ రాజాకిశోర్ పాల్గొన్నారు.

# పి 4 సర్వేపై అవగాహన కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల అభివృద్ధి అధికారి పి4 సర్వే గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామ సచివాలయ సిబ్బంది అందరికీ అవగాహన కల్పించారు. పి4 సర్వే ప్రతి ఒక్క ఇంటి దగ్గరికి వెళ్లి సర్వే చేయించి వారి యొక్క స్థితిగతులను కనుగొనాలన్నారు. పి4 సర్వేని ఈనెల 30వ తేదీ లోపల పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా పి4 సర్వే పైన మాస్టర్ ట్రైనర్ తో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు..

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## అన్నం తినే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలి ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామంలో నీరు ఉంచుకోకూడదని ఎక్కడైనా నీరు ఉంటే అక్కడ కిరోసును లేక ఆయిల్ వేయవలెనని ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలం గుడిపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ రోషిణి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూమహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా సాధికారత కల్పించే ఉద్దేశంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని ఈ కకార్యక్రమంలో ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీల యందు వైద్య సేవలు అందించబడతాయని,మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరుగుతుందనిఅలాగే పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని తెల్పడమైనది. ప్రతి ఒక్కరూ భోజనం తినే ముందు చేతులను పరిశుభ్రంగా సబ్బుతో కడుకోవాలని డాక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సిహెచ్ఓ విజయ కుమారి, పిహెచ్ఎన్ శాంతకుమారి, మరియు సూపర్వైజర్స్, మల్లేశ్వరి,శివగంగరాజు, జనార్ధనరావు,ఐసిడిఎస్ గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య, సీహెచ్ఓస్, ఏఎన్మ్స్, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో విద్యార్థులకు ఇంటర్నెషిప్ ట్రైనింగ్ ఎంతో దోహదం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వృత్తి విద్యలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు దసరా సెలవల్లో ఇంటర్నల్ షిప్‌లో ట్రైనింగ్ నిర్వహిస్తున్నారని వృత్తి విద్య బోధకుడు శ్రీనివాస్ పేర్కొన్నారు ఏపీ మోడల్ స్కూల్ నర్సాపురంలోని విద్యార్థిని విద్యార్థులకు పోరుమామిళ్ల పట్టణంలోని గ్రామ సచివాలయం 1 సచివాలయం 2 మరియు నితీష్ ఇంటర్నెట్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ గ్లోబల్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ సిఎస్ సి ఈ సేవ కేంద్రం సంగీత డిజిటల్ నందు మొత్తం 48 విద్యార్థులు ట్రైనింగ్ పొందుతున్నట్లు అధ్యాపకుడు శ్రీనివాస్ తెలిపారు. వీరికి పదిమంది టైలర్స్ శిక్షణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు విద్యార్థిని విద్యార్థులు పలు విషయాలు తెలుసుకొని సచివాలయంలో జరిగే సేవలపై అవగాహన పొందుతారని భవిష్యత్తులో ఈ ట్రైనింగ్ వారి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ టైమింగ్ సెంటర్లో ట్రైనర్స్ సురేష్,మల్లీ, నికిత కుమారి. వసుధ, మౌలాలి, బాబు, రఘుతో పాటు ట్రైనింగ్ చేస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాభావం కలిగి ఉండాలి

## ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విధ్యార్థి దశలోనే సేవా భావాన్ని కలిగి ఉండాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమాజం పట్ల గౌరవం, బాధ్యతతో మెలిగి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు హితవు పలికారు. జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి, అధికారులు తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, అనిత, కోనప్ప, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్‌గా మురికినాటి శ్రీధర్ ప్రమాణస్వీకారం





కడప, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఏపి గిడ్డంగుల ప్రధాన కార్యాలయంలో బుధవారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్‌గా మురికినాటి శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి వమంచి సేవలు అందించాలని డైరెక్టర్లను కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మురికినాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు నడుచుకుంటూ ప్రజలకు మరింత సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి వచ్చేసిన కడప ఎమ్మె ల్యే మాధవి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్‌గా మురికినాటి శ్రీధర్‌కు మురికినాటి హనుమంతు, రెండవ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, అంగడి రవికుమార్, ఊటుకూరు శ్రీధర్, యద్దుల శంకర్, అడవాల మునిస్వామి, మాదినేని బాలక్రిష్ణ, గొగ్గిలం శంకర్, నిమ్మకాయల నారాయణ రెడ్డి, ఒంటేరు క్రిష్ణయ్య, ఆకుల వెంకటేష్, రామిశెట్టి రమేష్‌బాబు, అడవాల రాజా, తదితరులు మురికినాటి శ్రీధర్‌కు అభినందనలు తెలిపారు.

# వైఎస్ఆర్సిపి కార్యకర్త దుర్గం శివనాగేంద్ర తండ్రి దుర్గం సుబ్బరాయుడు మృతి

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దుర్గం శివ నాగేంద్ర తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు మృతి చెందారు.అనారోగ్య కారణాల రిత్యా చికిత్స నిమిత్తం బెంగళూరు, కర్నూలు, హాస్పిటల్స్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకొన్న మైదుకూరు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి వారి స్వగృహం యర్రబల్లి గ్రామానికి చేరుకొని సుబ్బరాయుడు (రిటైర్డ్ హెడ్ మాస్టర్) భౌతికకాయాన్నికి పూలమాలవేసి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, దుర్గం శివ నాగేంద్రను పరామర్శించారు. అనంతరం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో దువ్వూరు మండల ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ యూత్ కన్వీనర్ యేమిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, దువ్వూరు మండల మాజీ యూత్ లీడర్ ముదుమాల శివశంకర్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మిద్దె గౌస్, యనమల రవీంద్రారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సన్నపల్లె దస్తగిరి, వెంకటకుమార్, పంజుగల సూరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామ పంచాయతీ లక్ష్యంగా పనిచేయాలి : ఎంపిడిఓ



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పనిచేయాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు.బుధవారం ఆయన మహిళా సంఘాలు,ఉపాధి హామీ,సచివాలయ సిబ్బందితో చెన్నూరు గ్రామపంచాయతీ పారిశుధ్యం నిర్వహణ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికీ చెన్నూరు గ్రామ పంచాయతీని పరిశుభ్రమైన ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతిరోజు గ్రామ పంచాయతీలోని వార్డులను సందర్శించి ఇక్కడ ఉన్న మురికి కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా అలాగే ఇంటి ముందర గుంతలు ఉండి వర్షపు నీరు నిలువడే చోట వర్షపు నీరు నిలవకుండా వాటిని పూడ్చివేసి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యం, ఆరోగ్యం,వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.లక్ష్యసాధనతో అన్ని మహిళల సంఘాలతో సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది కలిసి గ్రూపులు గా ఏర్పాటు చేసి వార్డుల ప్రకారం బాధ్యతలు తీసుకుని ఎక్కడ చెత్తను వేయకుండా మురికినిరు రోడ్ల పై వదలకుండా పరిశుభ్రమైన గ్రామ పంచాయతీ గా తయారు చేయాలని వారికి తెలియజేశారు.అదే విధంగా ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్ర కు ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో కార్యదర్శి రామ సుబ్బారెడ్డి,శివశంకర్, మెహరాజ్,ఉపాధి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,మహిళ సంఘాలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం ఏం పీకారని లోకేష్ మాట్లాడడం హాస్యాస్పదం

మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఎంపిక అని విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట్లాడడం హాస్యస్పదంగా ఉందని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లికి వందనం మొదటి సంవత్సరం ఎగర కొట్టారని, ఈ సంవత్సరం 87. 48 లక్షల మందికి గాను 66 లక్షల 57 వేల మందికి ఇచ్చామని శాసనమండలిలో విద్యామంత్రి లోకేష్ చెప్పడం.మరో 30. లక్షల మందికి ఎగవేత చేయడం. ఇప్పుడు వచ్చిన వాళ్లలో చాలామందికి 8000/9000 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందని అర్హత ఉందని ప్రభుత్వం ప్రకటించిన కూడా 3 లక్షల మందితో కలిపి 30 లక్షల మందికి ఎగవేయడం జరిగిందని పాల్గొన్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు 1880 కోట్లు బకాయిలను వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేయడం జరిగిందని తెలిపారు. తొలి ఏడాదిలోనే 2400 కోట్లను కూడా అప్పుడే ఇచ్చారని. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఫీజు రియంబర్ మెంట్ చెల్లించారన్నారు.2024 మార్చి వరకు బకాయిలు లేకుండా చేశారు. ఎలక్షన్లకు ముందు పూర్తి బకాయిలను చెల్లించాలని జగనన్న భావిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారని ఖజానాలో డబ్బులు కూడా ఉన్నాయని. అన్నారు. గత ప్రభుత్వం: ఏటా 1100 కోట్లు ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు . ఇప్పుడు కాలేజీ యాజమాన్యాలు 7 క్వార్టర్ల బకాయిలు ప్రభుత్వం నుండి విడుదల కావాలి. ఒకటిన్నర సంవత్సరం నుండి కాలేజీ నిర్వహించుటకు కాలేజీ యాజమాన్యాలకు కష్ట సాధ్యమైంది. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్ మెంట్ పడక ప్రైవేట్ కాలేజీలు . జీతాలు ఇవ్వలేక నిర్వహణ ఖర్చులు డబ్బులు లేక కాలేజీలు మూతపడే పరిస్థితికి వచ్చాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని విద్యార్థుల భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకోవాలని నాగార్జున్ రెడ్డి కోరారు.

# ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా మొక్కలు నాటిన ఎస్వీడిసి ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల ఆవరణంలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. జాతీయ సేవా పథకం ద్వారా మా కళాశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సేవా కార్యక్రమాల్లో ఎప్పటినుంచో పాల్గొంటున్నారు. అలాగే ప్రస్తుత దసరా ఉత్సవాల్లో కూడా మా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆలయాల నందు క్రౌడును కంట్రోల్ చేసే దానికి సేవలు అందిస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను ఒక క్రమ పద్ధతిలో పంపిస్తూ జాతీయ సేవా పథకం కింద సేవ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వృధ్వి నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ శారదా భవాని, కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, సలీం, మౌనయ్య, దావీద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

# మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి



పులివెందుల మేజర్‌న్యూస్ : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో మూడవన రోజు అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్వీయుజ శుద్ధ తదియ మూడవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు మూడవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం మీనాక్షి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వాహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# ఈసీ నిర్లక్ష్య వైఖరి వీడి దొంగ ఓట్లు తొలగించాలి..!

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి



బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్ : దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ నిర్లక్ష్యం వైఖరి విడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయజ్యోతి హెచ్చరించారు ఈరోజు బద్వేల్ నియోజకవర్గం లోని కాసినాయన మండలం నరసాపురం గ్రామంలోని ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈరోజు బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండల అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావలి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో అనేక అవకతవకలు సృష్టించి ఒకే ఇంట్లో అనేక ఓట్లు సృష్టించి అదే విధంగా మరణించిన వారికి కూడా ఓట్లు సృష్టించి రకరకాలుగా ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దీనిపైన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందని ఆమె అన్నారు కార్యక్రమం చేస్తూ ఉండగా నరసాపురం గ్రామంలోని ప్రజలు ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు దీనమైన స్థితిలో ఉన్నది దీనిపైన కలెక్టర్ గారితో మాట్లాడి మాకు న్యాయం చేయమని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి గారిని అడగగా అందుకు ఆమె స్పందించి వెంటనే కలెక్టర్ గారికి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేంతవరకు పోరాడుతానని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్. షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు నరసాపురంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు అంతేకాకుండా జిల్లావ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ చేసి ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కి నివేదిక సమర్పించే దానికోసం ప్రతి ఓట రు ఈ కార్యక్రమంలో భాగమై ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకం చేసి, ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు మరియు పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కాశినాయన మండలం నాయకులు సయ్యద్ రఫీ, పాపిరెడ్డిపల్లె నారాయణరెడ్డి, మూలపల్లె భాష, ముజాహిద్ , నాయబ్ రసూల్, జయరాజు, పుల్లయ్య, రాయప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీపీపీలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధి శశిభూషణ్ రెడ్డిలు**



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎంవీఆర్ డాక్టర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ డిమాండ్లు సాధన కొరకు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, తెలుగునాడు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ , ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఎంఎస్)ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరం బుధవారం మూడో రోజు చేరుకున్నాయి. ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధి శశిభూషణ్ రెడ్డిలో సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు వారిని తెలంగాణ తరహాలో సంస్థలో విలీనం చేసి డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, కాంటాక్ట్ కార్మికుల యొక్క 2022 పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులు మరియు భూములు కోల్పోయిన వారిని పర్మినెంట్ చేయాలి అని ,ఈ నెల17 వ తేదీ నుంచి 24 తేదీ వరకు ఆందోళన చేస్తున్నామని అన్నారు. మూడవ రోజు రిలే దీక్షలో జి.మైసూరు,బి.వి సుబ్బారెడ్డి, ఎన్.సుధాకర్, బి.సుదర్శన్ రెడ్డి, పి.సుబ్బరాయుడు, టి.రామచంద్రారెడ్డి, బి అమర్నాథ్ రెడ్డి, బి.రవి , సి.సుబ్బరాయుడు(సుబ్బు), బి.సంటన్న , ఫకూర్ భాష, పాల్గొన్నారు. వీరికి మద్దతుగా తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) ఉద్యోగ సంఘ నాయకులు బి. మనోహర్ యాదవ్. సివి. వీరారెడ్డి. జగదీశ్వరరెడ్డి,పి. సుధాకర్ రెడ్డి,మల్లేశుడు, నరసింహులు, పార్థసారథి నాయుడు ,బాబు, శివప్రకాష్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి. బండి బాలాజీ , సుధాకర్, నరేష్ రెడ్డి, నాగేశ్వరరావు చంద్రమోహనరెడ్డి ఇతర ఉద్యోగులు ఎక్కువ సంఖ్య లో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## యుఎస్‌ఓ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో 62వ జాతీయ పాఠశాలల పండుగ




పులివెందుల, మేజర్‌న్యూస్ : యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు అఖిలభారత పాఠశాలల పండుగను పులివెందులలోని ఐఎస్టిఏ ఆవరణలో ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు. యుఎస్ఓ ట్రెజరర్ విజయ్ కుమార్ మెహ్రా జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ భాను ప్రకాష్ లు తెలిపారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దాదాపు పది రాష్ట్రాల నుంచి 150 మంది చిన్నారులు వివిధ రకాలలో పోటీలలో పాల్గొనబోతున్నారు. యుఎస్ఓ ప్రధాన ఉద్దేశంతో పాటు చిన్నారులు ప్రధాన ఉద్దేశం దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారుల్లో విద్యతో పాటు చిన్నారులలో నిగూఢమైన సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీస్తూ ప్రపంచ వేదిక పైన భారతీయ విద్యార్థులను ఉంచాలనేటటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వేదిక ద్వారా చిన్నారులు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను మిగతా రాష్ట్రాలు చిన్నరులతో పంచుకుంటూ భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయతను ఉట్టిపడేలా నాలుగు రోజులు ఇక్కడ కలిసి ఉండబోతున్నారు.ఈ కార్యక్రమంలో మొదటి రోజున అనగా 26వ తేదీ కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అలాగే ముగింపు రోజున శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, పీజీ కురియన్ యుఎస్ఓ అధ్యక్షులు మరియు మాజీ రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ శశిభూషణ్ రెడ్డి బిజెపి అధికారికా రాష్ట్ర అధికారిక ప్రతినిధి అలాగే ఎస్పీ నచకేత్ అలాగే యుఎస్ఓ సెక్రటరీ జనరల్ శ్రీమతి నినాజైన్ పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఓ ట్రెజరర్ శ్రీ విజయ్ కుమార్ మెహ్రా తో పాటు జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల నుండి భాను ప్రకాష్ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన తాళపత్రాలు లభ్యం

## వైవియు పాలకమండలి సభ్యులు ఆచార్య మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఇంతవరకు తెలుగు సాహిత్యం లోకం లో ప్రచురించని అరుదైన తాళపత్ర గ్రంథాలు వైయస్సార్ కడప జిల్లా, కడప పట్టణం లో లభించినట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పెండ్లిమర్రి మల్లయ్య పిలుపు మేరకు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ప్రసిద్ధ కవి,వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మృత్యుంజయ కుంట శివాలయం పక్క వీధిలో ఉన్న మల్లయ్య స్వగృహం వెళ్లి ఆయన పూర్వీకుల నుండి వస్తున్న నాలుగు తాళపత్ర గ్రంథాలను పరిశీలించి,స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తాళపత్ర గ్రంథాలు చాలా ప్రాచీనమైనవని, ఇవి పూర్తిగా ఆధ్యాత్మికమైన జ్ఞాన గ్రంథాలని. ఈ తాళపత్ర గ్రంథాలను ఎవరు రాశారో, ఎప్పుడు రాశారో తెలియదని, ఆయా కవుల పేర్లు ప్రస్తావించలేదని, ఈ నాలుగు తాళ పత్రాల్లో మోక్షం,పరమార్థం,పరమపదం, పురుషార్థం, ధ్యానం, యోగం, సమాధి,తపస్సు తత్వవేత్త, సాంఖ్యం, ధ్యానం, ద్వైతం, అద్వైతం, విశిష్టాద్వైతం నిధిద్యాసం, ఉపనయనం, ఆచమనం,విభూతి, తీర్థం, రుద్రాక్ష, నారికేళం, ధారా పాత్ర, అఖండలం, ధారా పాత్ర, ఘంటా నాదాల తో పాటు స్థూల సూక్ష్మ శరీరాలు, పంచకోష కోశ వివరణ,షమాధి షట్కమ్, సోహం తదితర అంశాలు, పంచ ముద్రలు, ఆశ్రమ ధర్మాలు, అంతఃకరణ చతుష్టయం మొదలైన ఆధ్యాత్మిక జ్ఞాన రహస్యాలు ఎన్నో ఉన్నాయన్నారు. వెల్లాల వెంకటేశ్వరాచారి ఎన్నో సంవత్సరాలుగా తమ పూర్వీకుల నుండి సంక్రమించిన ఈ తాళపత్రాలను ఇంతవరకు కాపాడుతూ వస్తున్న మల్లయ్యను అభినందించారు. పెండ్లిమర్రి మల్లయ్య మాట్లాడుతూ మూల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఈ తాళపత్రాలను త్వరలో సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రానికి అప్పగిస్తామని, వాళ్లు వీటిని శుభ్రపరచి, స్కానింగ్ చేసి మళ్లీ ఆ తాళ పత్రాలను నాకు అప్పచెపితే నేను మా పూర్వీకుల జ్ఞాపకార్థం వాటిని కాపాడుకుంటానని, ఆ తాళపత్రాలు ఇంతవరకు ప్రచురణ కాకపోతే వాళ్లు ప్రచురిస్తే చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటులు పట్నం సుబ్బరాయుడు, మల్లయ్య సతీమణి శివపార్వతి పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను బుధవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పూజ నిర్వహించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన పలు రకాల వినోద సామాగ్రి ని స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, మాడెం సుధాకర్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి అలంకరణలో అంకమ్మ తల్లి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని నడివురిలో వెలసిన శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూల అలంకరణతో పూజలు గావించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## 29 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పరిధిలోని జాతీయ ఆరోగ్య పథకము లోని ఎన్.యు.హెచ్.ఎం ప్రోగ్రాం నందు యు.పి.హెచ్.సి లో పని చేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఈ పోస్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేస్తారు. నియామకపు ప్రకటన నెం. 02/2025 ద్వారా కోరడమైనది. ఈ ఉద్యోగములకు సంబందించిన ఖాళీల వివరాలు, దరఖాస్తు నమూనా నెలసరి వేతనం ,ఇతర వివరములను www.kadapa.ap.gov.in వెబ్ సైట్ నందు ఉంచడమైనది. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తును వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తులతో పాటు నిర్దేశిత దరఖాస్తు రుసుము తో సంబందిత సర్టిఫికేట్లను జతపరిచి ఈనెల వ తేదిన సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తులను వ్యక్తిగతంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి, కడప వారి కార్యాలయము నందు అందజేయవలసినదిగా కోరడమైనది. తదుపరి నియామకపు ప్రకటన నెం. 03/2024 నందు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఎఫ్.ఎన్. ఓ, శానిటరీ అటెండర్,టిబి హెల్త్ విజిటర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల యొక్క ఫైనల్ మెరిట్ లిస్ట్ ను సమాచారం మేరకు www.kadapa.ap.gov.in వెబ్ సైట్ నందు ఉంచడమైనది.

# అభివృద్ధి - సంక్షేమంలో లక్ష్య సాధనకు కృషి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. సమర్థవంతంగా అమలు చేసి.. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తం గా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో.. వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిని. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. ఇప్పటికే కొన్ని విభాగాలలో ఆయా ప్రమాణికాల్లో లక్ష్యం సాధించామని, ఇంకనూ కొన్ని శాఖల్లో అన్ని పారమీటర్లలో 100 శాతం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యా లను పూర్తి చేయాలన్నారు. అలాగే ఆకాంక్ష బ్లాకుల లక్ష్యసాధనలో భాగంగా సికేదిన్నె, జమ్మలమడుగు మండలాల్లో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ప్రధానంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న, జరిగిన ప్రగతిపై ఎడిపి యంగ్ ప్రొఫెషనల్ విష్ణుతేజ పిపిటి ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అంతేకాకుండా ఎడ్యుకేషన్, వ్యవసాయం - అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు - స్కిల్ డెవెలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు.. డా. నాగరాజు, డిసిహెచ్‌ఎస్ డా. హిమదేవి, ఐసిడిఎస్ పీడి రమాదేవి, స్మార్ట్ కిచెన్స్ నోడల్ పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబందిత శాఖల ఏడీపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## పార్నపల్లి గ్రామంలో - స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో సచివాలయ పరిధిలోని హెల్త్ క్లినిక్ సెంటర్ యందు డాక్టర్ గౌతమి ఆధ్వ ర్యంలో స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ " కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్లపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు బి పి, మరియు షుగర్, ర్ బి యస్, హెచ్ బి,టెస్టింగ్ మరియు వ్యాది నిరోధక టీకాలు అందించడం జరిగిందన్నారు. అలాగే 18 సం నుండి 60 సం వయస్సు వారికి ప్రధాన మంత్రి జనఆరోగ్య యోజన కార్డ్స్ జనరెట్ చేయటం మరియు ప్రధానమంత్రి జన ఆరోగ్య వెయ్ వందన 70 సం పైబడిన వారికి, ఈ కేవైసీ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది సూపర్వైజర్ కుసుమ కుమారి, మరియు హాస్య బేగం,సి హెచ్ ఓ స్, మరియు ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకలలో దర్శనమిచ్చిన అమ్మవారు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భంగా బుధవారం మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే మఠం సంప్రదాయం ప్రకారం శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠం నందు, శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి మఠం లో మేళతాళాలతో ప్రదక్షణలు చేస్తూ భగవంతునికి ఇష్టమైన తొమ్మిది రకాల ఆకులను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జగన్మాత సమాధి వద్ద అందజేసిన జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతులు శ్రీ వీరశివకుమారస్వాములవారు ఈ కార్యక్రమంలో శ్రీ మఠాధిపతి తమ్ముడు తమ్ముడు సంపత్ కుమార్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం... అంబేద్కర్ విగ్రహానికి భాషా పండితుల వినతి



కలసపాడు మేజర్‌న్యూస్: తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం భాషా పండితులు విజయవాడలోని స్వరాజ్ మైదానంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు 2019 సంవత్సరం ప్రభుత్వం 10500 మందికి ఉన్నతీకరణ చేసింది. మిగిలిపోయిన 1207 మంది భాషా పండితులకు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. భాషా పండితులకు న్యాయం చేయాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. గత మూడు రోజులుగా రాష్ట్ర నలుమూలల్లోని భాషా పండితులు విజయవాడలోని పలువురు సంఘ నాయకులు, ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ నాయకులను కలుస్తూ తమ మొర వినిపిస్తున్నారు. తమకు న్యాయం చేసి ఉన్నతీకరణ పూర్తి చేయాలని అభ్యర్థిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భాషా ఉపాధ్యాయులు పర్మినెంట్ స్థానాలు లేక, ఏడాదికో స్కూలు మారుతూ, మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం రాష్ట్ర అధికారులకు తెలిసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడంతో భాషా పండితులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

## పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

**ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలి**

**జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు చంద్ర నాయక్**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : రైతులు పంట సాగు చేసిన వెంటనే తమ సమీప సచివాలయంలోకి వెళ్లి పంట మోదును చేయించుకోవాలని, పంటకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడాలి అని తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలం గుడిపాడు గ్రామం లో జరుగుతున్న పొలం పిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుల చంద్ర నాయక్ ఆకస్మికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు ఆయన మాట్లాడుతూ పంట నమోదు గురించి మరియు పంటల యాజమాన్య మెళకువల గురించి, ఏఏ పంటకు ఎంత మోతాదులలో ఎరువులను వాడాలి, మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకుంటే పెట్టుబడి తగ్గించి దిగుబడులను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు ను చేసుకోవాలని పంట నమోదు చేసుకోవడం వలన కలిగే ఉపయోగాలును రైతులకు తెలిపారు. పంట నమోదు కార్యక్రమం ఈనెల 30వ తేదీ చివరి తేదీ అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణ రెడ్డి, టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, పశువైద్యాధికారి ఫణింద్ర రెడ్డి, గ్రామ ఉద్యానసహాయకురాలు మాధవిలత, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గుడిపాడు గ్రామం లో టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయి. ఏటిఎమ్ కార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయి. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వడం జరిగింది.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్ధారణతో, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా కార్డుల పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో రెడ్యం



ఖాజీపేట - మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తాడేపల్లి లో బుధవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వైయస్ జగన్ కు పార్టీ సంబంధించిన వివిధ సమస్యలపై రెడ్యం వివరించారు.

## శ్రీ పార్వతి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైనదువ్వూరు లోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం నందు దసరా ఉత్సవాల సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా మూడవ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు శ్రీ పార్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు , ప్రధానార్చకులు లక్ష్మి నరసింహమూర్తి శర్మ, ఫణీంద్ర కుమార్ శర్మల పర్యవేక్షణలో ఉభయదారులచే విశేష పూజలు అనంతరం సాయంకాల సమయాన శ్రీపార్వతీదేవి అలంకారంలో దేదీప్యమానంగా కన్నుల పండుగ అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో శారదాదేవి అలంకారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక రామేశ్వరం లో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మ వారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం శారదా దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మహాలక్ష్మి దేవికి ధైర్యలక్ష్మి దేవి అలంకారం



దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ధైర్యలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో భవానీదేవి అలంకారం



స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళవారం భవానీ దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం అమ్మవారికి భవానీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



బద్వేల్ శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శ్రీకృష్ణ అవతారము లో భక్తులకు స్వామివారి దర్శనం ఇచ్చారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఆయా కరస్పాండట్లు ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుతో పాటు ఘన సన్మానం నిర్వహించారు. బుధవారం పట్టణ పరిధిలోని కడప రోడ్డులో ఉన్న సెంట్ థామస్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యశాఖ అధికారి శివప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి 2 రామాంజనేయరెడ్డి లతోపాటు అపుష్మ, కుస్మ నాయకులు టీవీ రమణారెడ్డి , బిఎస్ రమణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని విద్యార్థి దశలో ఉన్న పిల్లలకు మంచి క్రమశిక్షణ నేర్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబుద్ధులు ఉత్తమ విలువలతో విద్యార్థుల అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడతాయని తెలియజేశారు. అనంతరం ఎంఈఓ లను యూనియన్ నాయకులను మండల ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్లు ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

### మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కత్తి ప్రతాప్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు ఇంచార్జ్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కత్తి ప్రతాప్ రెడ్డి రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి టిడిపి నియోజకవర్గ బాధ్యులు భూపేష్ రెడ్డి మండల కూటమి బాధ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 19వ వార్డులో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు మీద ప్రయాణించే ప్రతి వాహనానికి వాహన పత్రాలు తప్పనిసరి.

### వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్



**వేముల, మేజర్‌న్యూస్:** ప్రయాణాల నిమిత్తం రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనానికి వాహన పత్రాలతో పాటు, సంబంధిత డ్రైవరు పత్రాలు తప్పనిసరిని వేముల మండలం ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. వేముల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం సాయంత్రం ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలను చేపట్టారు. అందులో భాగంగా ఆయన ద్విచక్ర వాహనాలతో పాటు నాలుగు చక్రాల వాహనాలు, అలాగే పెద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం వాహనదారులతో ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనానికి వాహన రిజిస్ట్రేషన్ పత్రం,ఇన్సూరెన్స్,టాక్స్ పత్రాలను తప్పనిసరిగా వాహనాలలో ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,బైక్ లపై ఇద్దరికి మించి ప్రయాణించరాదని సూచించారు. మైనర్లు రోడ్డుపైకి వాహనాలు తీసుకొచ్చిన ఎడల కఠిన చర్యలు తప్పు అని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఆయన తో పాటు సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### రైతుల కష్టాలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం – సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వంలో రైతులకు కన్నీటి కష్టాలు మొదలయ్యా అని, ఎన్నికలకు ముందుకూటమి నాయకులు చెప్పిన మాయ మాటలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయారని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం జగన్ క్యాంపు కార్యాలయంలోప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంత మంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## బద్వేల్ మున్సిపల్ కార్యాలయాన్ని విజిట్ చేసిన పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ మూర్తి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం విజిట్ చేసిన పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ మూర్తి అనంతరం బద్వేల్ పురపాలక కార్యాలయం నందు ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రానున్నది వర్షాకాలం కాబట్టి మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంతో ఉండాలన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు మంచినీరు అందించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని మీరు సరఫరా చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులుసిబ్బందితో కలిసిపలు వార్డులలో పర్యటించి ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోనివాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అదేవిధంగాబోర్ వెల్స్ చుట్టూ ఎటువంటి పేడదిబ్బలు లేకుండా చూడాలని తెలిపారు. మంచినీటిలో క్లోరిన్ శాతం తగు మోతాదులలో ఉండాలని బద్వేల్ లోని ప్రతి ఆర్వో వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసి తగు ప్రమాణాలు పాటించని వాటికి నోటీస్ లు అందజేయాలన్నారు. మునిసిపల్ వాటర్‌తో క్లోరిన్ టెస్ట్ నిర్వహించి క్లోరిన్ తగు మోతాదులో ఉండటం వలన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి గారు, డిఈఈ సుమన్ రెడ్డి గారు, ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్లు మహేష్ ,బాబు మరియు అమెనిటీస్ సెక్రటరీలో పాల్గొన్నారు.

## వేల్పులలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేల్పుల లో ఉన్నటువంటి వేల్పుల గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న వేల్పుల విలేజ్ క్లినిక్ నందు స్వస్తినారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం ను డాక్టర్ శరణ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా డాక్టర్ శరణ్య మాట్లాడుతూ స్త్రీలకు హిమో గ్లోబిన్, రక్త పోటు, మధుమేహం, రొమ్ము, గర్భసంచి, నోటి కాన్సర్స్ మొదలైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి వారికీ వాటి గురించి అవగాహనా కల్పించి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ లకు ప్రత్యేక పరీక్షలు చేసి, ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు, కిషోరబాలికలకు అనేమియా కొరకు రక్త పరీక్షలు చేసి అవసరం అయినా వారికీ ఐరన్ మాత్రలు, చిన్న పిల్లలు కు వ్యాధి నిరోధక టీకాలు, టీబి వ్యాధి లక్షణాలు గురించి వివరించి గళ్ళ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. స్త్రీలకు ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్న ఎటువంటి అనుమానం లేకుండా తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. మహిళలు కొరకు ప్రభుత్వం వారు పెట్టిన ఈ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకొని ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి అరుణ కుమారి, సూపెర్వైసోర్ రమేష్ , విజయలక్ష్మి మరియు , మేల్ అసిస్టెంట్ శ్రీనివాస్ మూర్తి, సచివాలయం ఏంఎల్‌హెచ్‌పి, సిహెచ్ఓ, ఏఎన్ఎంలు, 104 వాహనం సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, విద్యార్థుల్లో శ్రేయస్సు, భద్రత, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ఈ మేరకు బుధవారం నాడు సి.కె. దిన్నె మండల పరిధిలోని భారత్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ జి. ఈదురు బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి, సమాజానికి సేవ చేయాలి. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలి. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి అని సూచించారు. **అవగాహన అంశాలు:** సదస్సులో విద్యార్థులకు క్రింది కీలక అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి యాప్ వినియోగం మరియు ఉపయోగాలు,పోక్సో చట్టం, పిల్లల భద్రత, బాల్య వివాహాల నివారణ,ఈవ్ టీజింగ్, వేధింపులు నివారణ, టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లు 112, 181, 1098, 1930, రహదారి భద్రత, **సోషల్ మీడియా జాగ్రత్తలు:** సైబర్ నేరాల నివారణ, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి భద్రతకు, మేలుకోసం జిల్లాలో పోలీసులు అందిస్తున్న సేవల పట్ల కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ళు సూర్యప్రకాశ్, సహదేవ్ రెడ్డి, శక్తి టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.